జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ | సోమవారం 11 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 98 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528



# పడిపోతున్న భూగర్భ జలాలు

**బోధన్**

ఇసుక తవ్వకాలతో మంజీర నది తల్లడిల్లుతున్నది. ఇసుక మాఫియా రెచ్చిపోతుండడంతో విలవిల్లాడుతున్నది. విచ్చలవిడి తవ్వకాలతో పరీవాహక ప్రాంతంలో క'న్నీటి' గోస ఉత్పన్నమవుతున్నది. నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో ఉన్న పొతంగల్ మండలంలో ఇసుక మాఫియా పెట్రేగిపోతున్నది. ఈ మండలంలో కొనసాగుతున్న నాలుగు ఇసుక క్వారీల కారణంగా తీర ప్రాంత గ్రామాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. భూగర్భ జలాలు అడుగంటి పోయి తాగు, సాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఇసుక తవ్వకాలు నిలిపి వేయాలంటూ తరుచూ ఆందోళనకు దిగుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నుంచి పొతంగల్, కొడిచెర్ల క్వారీల్లో, శనివారం నుంచి హంగర్గాలో ఇసుక తవ్వకాలు తాత్కాలికంగా ఆగిపోయాయి. కారేగాం క్వారీలో మాత్రం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. ఈ నాలుగు క్వారీలను టీజీఎండీసీ ఏర్పాటు చేసింది. పేరుకు ఇవి టీజీఎండీసీ క్వారీలు అయినా, ప్రైవేట్ వ్యక్తులే వీటిని నడిపిస్తున్నారన్నది బహిరంగ రహస్యం. పలుకుబడి కలిగిన వ్యక్తుల 'హస్తం' వీటి నిర్వహణలో బలంగా ఉంది.

**నదీగర్భంలోకి చొచ్చుకుపోయి..**

వాస్తవానికి నిన్నటివరకు పొతంగల్ మండలంలోని నాలుగు క్వారీల్లో నిబంధనలు పట్టించుకోకుండా ఇసుకను తవ్వేస్తున్నారన్న ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగం చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. ఒకపక్క కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై కఠినంగా వ్యవహరిస్తున్నప్పటికీ, ఇక్కడి క్షేత్రస్థాయి అధికార యంత్రాంగం మాత్రం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలున్నాయి. ఇసుక మోతాదు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని ఎంత లోతు - మిగతా5లో

కాంగ్రెస్ హయాంలో

# అన్నదాతలకు తప్పని తిప్పలు



**నత్తనడకన వడ్ల కొనుగోళ్ల ప్రక్రియ**

**నేడు మోర్తాడ్ మండల కేంద్రంలో ధర్నా**

**తరలిరావాలని కర్షకులు, బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి పిలుపు**

**వేల్పూర్, మే 10:**

బాల్కొండ నియోజకవర్గంలో వడ్ల కొనుగోళ్ల ప్రక్రియ నత్తనడకన సాగుతున్నదని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. పంటను అమ్ముకోవడానికి రైతులు నెలరోజులుగా ఇబ్బందులు పడుతున్నారని, దీనికి కాంగ్రెస్ ప్రభుత్వమే కారణమని మండిపడ్డారు. మూడు రోజులుగా నియోజకవర్గంలోని పలు కొనుగోలు కేంద్రాలను స్వయంగా సందర్శించానని, ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకరావడానికి నేడు (సోమవారం) రైతు నిరసన, ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని - మిగతా2లో



# భక్తి పారవశ్యంలో ఇస్రోజీవాడి



**అంగరంగ వైభవంగా**

**ప్రారంభమైన 20వ వార్షికోత్సవ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవాలు**

**తొలి రోజు గణపతి పూజలు, గౌరీ పూజలు, లంద వద్దకు వచ్చుట కార్యక్రమాలకు భక్తుల పోటెత్తిన జన సందోహం**

**రేపు హోమం, అన్నసంతర్పణ, ఎడ్లబండ్ల ప్రదర్శనకు భారీ ఏర్పాట్లు**

# గర్గుల్ గ్రామంలో మన ఊరు ఫౌండేషన్ సేవా కార్యక్రమం ఆదర్శనీయం

**గర్గుల్ గ్రామంలో మన ఊరు ఫౌండేషన్ సేవా కార్యక్రమం ఆదర్శనీయం**

**బాధిత కుటుంబానికి రూ.6 వేల నగదు, 50 కేజీల బియ్యం అందజేత**

**"సేవ మా లక్ష్యం సాయం మా ధర్మం" నినాదంతో ముందుకు సాగుతున్న యువత**

**కామారెడ్డి రూరల్, మే 10 (ప్రజా సంక్షేమ):** కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామంలో మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమం గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంది. గ్రామానికి చెందిన కమ్మరి సత్తమ్మ ఇటీవల మృతిచెందడంతో వారి కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. కుటుంబం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని తెలుసుకున్న మన ఊరు ఫౌండేషన్ సభ్యులు వెంటనే స్పందించి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పడంతో పాటు నగదు సహాయం, బియ్యం అందజేసి తమ సేవాభావాన్ని మరోసారి నిరూపించారు. "సేవ మా లక్ష్యం -- సాయం మా ధర్మం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న మన ఊరు ఫౌండేషన్ గ్రామాల్లో అవసరమైన చోట సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందుతోంది. గ్రామంలో ఎవరికైనా కష్టాలు వచ్చినప్పుడు ముందుండి స్పందించడం ఫౌండేషన్ ప్రత్యేకతగా నిలుస్తోందని గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేర సహాయం చేస్తే ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు అండగా నిలవవచ్చని తెలిపారు. కష్టకాలంలో బాధిత కుటుంబాలకు ధైర్యం చెప్పడం, వారికి తోడుగా నిలవడం నిజమైన మానవత్వమని పేర్కొన్నారు. కమ్మరి సత్తమ్మ కుటుంబ పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించి సహాయం అందించామని, తాము అందిస్తున్న ఈ చిన్న సహాయం కుటుంబానికి కొంత భరోసా కలిగిస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు.



మన ఊరు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొత్తం రూ.6,000 నగదు సహాయం మరియు 50 కేజీల బియ్యాన్ని గ్రామ పెద్దల సమక్షంలో కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు భావోద్వేగానికి గురవుతూ ఫౌండేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో తమకు అండగా నిలవడం ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ఈ సేవా కార్యక్రమంలో చింత మారాజు వీరాచారి, డి. ప్రభాకర్, చింతల రవితేజ గౌడ్, కొలిమి భీమ్ రెడ్డి, శ్యామ్ ప్రకాశ్, కలిగోట శ్రీకాంత్, లింగ రెడ్డి, కమ్మరి సిద్ధిరాములు తదితరులు పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో పాల్గొన్న సభ్యులు "మన ఊరు -- మన ఫౌండేషన్", "సహాయం చేయండి -- సమాజాన్ని నిలబెట్టండి", "సేవా భావం మన ఊరు -- మన బాధ్యత" అనే సందేశాలను గ్రామ ప్రజలకు అందించారు. గ్రామాల్లో సేవా కార్యక్రమాలు మరింత విస్తరించాలని, ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి పాల్గొనడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధితో పాటు మానవతా విలువలను కాపాడే విధంగా మన ఊరు ఫౌండేషన్ పనిచేస్తోందని కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.

మరోవైపు గ్రామంలో ఈ సేవా కార్యక్రమం చర్చనీయాంశంగా మారింది. బాధలో ఉన్న కుటుంబానికి యువకులు కలిసి సహాయం చేయడం గ్రామ ప్రజల్లో సేవా స్ఫూర్తిని పెంచిందని పలువురు పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని గ్రామస్థులు ఆకాంక్షించారు.

# కామారెడ్డి రక్తదాతల సమూహం

**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ కి తల సేమియా సొసైటీ అవార్డులు**

**అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించి 16 అవార్డులు**

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు**

**కామారెడ్డి ప్రతినిధి మే 10. (ప్రజాజ్యోతి)** తలసేమియా సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాదులో తలసేమియా బాధిత చిన్నారుల కోసం అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహించినందుకు గాను 16 అవార్డులను అందుకోవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.



ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ 2023 నుండి 35 పైగా రక్తదాన శిబిరాలు నిర్వహించి 6000 యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించి తల సేమియా బాధిత చిన్నారులకు అందజేయడం జరిగిందని, ప్రస్తుతం వేసవికాలం కావడంతో చిన్నారులకు కావలసిన రక్తం దొరకక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని రాబోయే రోజుల్లో మరిన్ని రక్తదాన శిబిరాలను బాధిత చిన్నారుల కోసం నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షుడు జమీల్ అహ్మద్,ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ,జాలిగామ శ్రీకాంత్, ఐవిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎర్రం చంద్రశేఖర్,ఐవిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలువేరి మారుతి,ప్రధాన కార్యదర్శి దొంతి సుధాకర్,కోశాధికారి కస్వ వెంకటేష్,ఆధ్యాత్మిక విభాగం, అధ్యక్షులు ఎల్లంకి సుదర్శన్ లు పాల్గొనడం జరిగింది.

# భక్తి పారవశ్యంలో ఇస్రోజీవాడి

**అంగరంగ వైభవంగా ప్రారంభమైన 20వ వార్షికోత్సవ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవాలు**

**తొలి రోజు గణపతి పూజలు, గౌరీ పూజలు, లంద వద్దకు వచ్చుట కార్యక్రమాలకు భక్తుల పోటెత్తిన జన సందోహం**

**రేపు హోమం, అన్నసంతర్పణ, ఎడ్లబండ్ల ప్రదర్శనకు భారీ ఏర్పాట్లు**





కామారెడ్డి రూరల్ మే 10 ప్రజా జ్యోతి గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ గ్రామ ఆలయ కమిటీ సభ్యులు కామారెడ్డి మండలం ఇస్రోజీవాడి గ్రామం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడుతోంది. గ్రామంలో నిర్వహిస్తున్న 20వ వార్షికోత్సవ శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ జమదగ్నిల కళ్యాణ మహోత్సవాలు తొలి రోజు నుంచే భక్తి ఉత్సాహాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజలు, గౌరీ పూజలు, లంద వద్దకు వచ్చుట కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించబడగా గ్రామమంతా పండుగ వాతావరణాన్ని తలపించింది. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారిని దర్శించుకునేందుకు మహిళలు, యువకులు, వృద్ధులు భారీగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదమంత్రాల నడుమ గణపతి పూజలు, గౌరీ పూజలు నిర్వహించగా భక్తులు అమ్మవారికి కొబ్బరికాయలు, పూలమాలలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పరిసరాలు మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించబడటంతో ఆధ్యాత్మిక కాంతులతో మెరిసిపోయాయి. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్, ఉప సర్పంచ్ సిద్ధం స్వామి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ సభ్యులు కంచర్ల లక్ష్మణ్ (ఉపాధ్యక్షుడు), కదారి రాజమల్లు (క్యాషియర్), ఆలయ అర్చకులు మొగోల్ల సాయగాడు, రామ గౌడ్ ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు సంప్రదాయబద్ధంగా, శాస్త్రోక్తంగా నిర్వహించబడ్డాయి. గ్రామ యువత, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు సమిష్టిగా పాల్గొని మహోత్సవ ఏర్పాట్లను విజయవంతం చేశారు. సాయంత్రం నిర్వహించిన లంద వద్దకు వచ్చుట కార్యక్రమం మహోత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డప్పు చప్పుళ్లు, మంగళ వాయిద్యాలు, హారతుల నడుమ అమ్మవారిని ఘనంగా ఆహ్వానించగా గ్రామ వీధులన్నీ భక్తి గీతాలతో మార్మోగిపోయాయి. మహిళలు



సంప్రదాయ వస్త్రధారణలో బోనాలు తీసుకువచ్చి పాల్గొనగా చిన్నారులు సంప్రదాయ వేషధారణలో సందడి చేశారు. యువకులు భారీగా పాల్గొని ఊరేగింపును విజయవంతం చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని గ్రామ పాలకవర్గం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. తాగునీటి సదుపాయం, విద్యుత్ వెలుగులు, భక్తులకు విశ్రాంతి వసతులు కల్పించడంతో పాటు భద్రతా చర్యలు కూడా చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు ప్రతి కార్యక్రమాన్ని క్రమశిక్షణతో నిర్వహిస్తూ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిందం మల్లేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సహకారంతో మహోత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి ఏడాది నిర్వహించే ఈ కళ్యాణ మహోత్సవాలు గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్నాయని అన్నారు. ఉప సర్పంచ్ సిద్ధం స్వామి మాట్లాడుతూ భక్తుల సహకారంతో అన్ని కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. రేపు ఉదయం 9 గంటలకు హోమం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో వేలాది మంది భక్తులకు ప్రసాద వితరణ చేయనున్నారు. సాయంత్రం గ్రామ పాలకవర్గం ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఎడ్లబండ్ల ప్రదర్శనకు భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ ప్రదర్శనను తిలకించేందుకు పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామంలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి మహోత్సవాలను నిర్వహించడం విశేషంగా నిలిచింది. యువత సేవాభావంతో ముందుకు వచ్చి ఏర్పాట్లలో చురుకుగా పాల్గొనడం గ్రామ ప్రజలను ఆకట్టుకుంది. ఆధ్యాత్మికత, సంప్రదాయం, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలుస్తున్న ఈ మహోత్సవాలు ఇస్రోజీవాడి గ్రామ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.

## పలు గ్రామాల్లో మక్కల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ లో కొనుగోలు కేంద్రలు ప్రారంభించిన చైర్మన్ మర్రి సదాశివరెడ్డి.**



**సదాశివనగర్, మే 10 (ప్రజాజ్యోతి)** అడ్లూర్ ఎల్లారెడ్డి సొసైటీ ఆధ్వర్యంలో మర్కల్,కుప్రియాల్ గ్రామాలలో సొసైటీ చైర్మన్ మర్రి సదాశివరెడ్డి. మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం జరిగింది. సదాశివరెడ్డి మాట్లాడుతూ దళారుల చేత మోసపోకుండా ప్రభుత్వము ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే అమ్మకాలు చేపట్టాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మర్కల్ సర్పంచ్ ప్రియాంక-సుభాష్ రెడ్డి. కుప్రియాల్ సర్పంచ్ రాజమణి-సాయిలు సిడిసి చైర్మన్ ఈర్షదొద్దిన్. ఏం సి చైర్మన్ సంగయ్య నాయక్. ఉప సర్పంచులు, సొసైటీ పాలకవర్గం సభ్యులు బత్తుల రాములు. లక్ష్మా గౌడ్. భాస్కర్. కృష్ణారెడ్డి. గంగామణి. మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాయిరెడ్డి, సీనియర్ నాయకులు లింగా గౌడ్, రైతులు వార్డు మెంబర్లు, సొసైటీ కార్యదర్శి లింగం, సొసైటీ సిబ్బంది బైరేష్. పాల్గొన్నారు.

## నేటి నుండి వేసవి శిక్షణ శిబిరం ప్రారంభం

**మే11 నుండి 25 వరకు వేసవి శిక్షణ శిబిరం మోడల్ పాఠశాలలో ప్రారంభం**

**ప్రతిరోజు ఉదయం 08 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలకు**

**కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి వెల్లడి**



**సదాశివనగర్, మే 10 (ప్రజాజ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివనగర్ లో వేసవి శిక్షణ శిబిరం సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు.ప్రిన్సిపల్ రాజారెడ్డి. మాట్లాడుతూ సమ్మర్ శిక్షణ శిబిరం మే 11 నుండి 25 మే 2026 వరకు ఉదయం 8:00 నుంచి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుంది కావున సదాశివనగర్ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సమ్మర్ క్యాంపులో పాల్గొనాల్సిందిగ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజారెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ శిబిరంలో 100 మంది విద్యార్థులకు మాత్రమే అవకాశం కలదు పాల్గొనదల్చుకున్న విద్యార్థులు తమ వెంబడి ఒక ప్లేటు, వాటర్ బాటిల్ నోట్బుక్ మరియు పెన్ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ వెంట తీసుకొని రావాలి అన్నారు. సమ్మర్ క్యాంపులో పాల్గొనే విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుంది రవాణా సౌకర్యం మాత్రం తల్లిదండ్రులు దగ్గరుండి పాఠశాల వద్దకు పంపి క్యాంపు పూర్తి అయిన వెంటనే తీసుకెళ్లాలని అన్నారు

## మోదీ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

**జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అధ్యక్షుడు**



**నాగిరెడ్డిపేట్, మే10(ప్రజాజ్యోతి):** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు నాగిరెడ్డిపేట మండలం నుండి బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో తరలివెళ్లారు.ఈ సందర్భంగా జిల్లా బిజెపి అధ్యక్షుడు నీలం చిన్న రాజులు మండల కేంద్రంలో పార్టీ జండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా చిన్నరాజులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి సుమారు 8వేల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడానికి అలాగే బిజెపి కార్యకర్తలలో ఉత్సాహాన్ని నింపడానికి నరేంద్ర మోడీ గారు హైదరాబాదుకు వచ్చారాని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి నరేంద్ర మోధీ సహకారం ద్వారానే జరుగుతుందని గ్రామపంచాయతీలకు వస్తున్నటువంటి నిధులలో 90 శాతం వాట కేంద్ర ప్రభుత్వానీవేననీ గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి కాలం చెల్లిందని, అన్ని అబద్ధపు హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసారని ఏద్దేవా చేసారు.ప్రధాని మోదీ పాలనపై ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకం నేడు కార్యకర్తల ఉత్సాహంలో కనిపిస్తోందని అన్నారు. పచ్చిమ బెంగాల్ లో జరిగినట్టే తెలంగాణలో కూడా రాబోయేది బీజేపీ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవీందర్ రావు,నాగిరెడ్డిపేట్ బీజేపీ పార్టీ మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్,హన్మాండ్లు, సీనియర్ నాయకులు బోయిని బాలయ్య,రాజిరెడ్డి, వెంకట్ రెడ్డి, భాస్కర్ గణేష్,విష్ణువర్ధన్, సాయిలు,రాజా,గంగాధర్, సత్యనారాయణ, గోపాల్, అనిల్ రెడ్డి,మల్లేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## మండల యువజన అధ్యక్షుడి గా మల్లుగారీ మహేష్

**బీబీపేట్ ప్రజా జ్యోతి మే 10** బీబీపేట మండల నూతన మండల యువజన అధ్యక్షుడు గా మల్లుగారి మహేష్ ను ఎన్నుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన అధ్యక్షుడు జక్కడి శివ చరణ్ రెడ్డి ఆదివారం రోజున ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు జక్కడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువత గల్లాన్ని వినిపించడానికి నియమించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికైన మల్లు గారి మహేష్ మాట్లాడుతూ మండలం లోని యువత కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించేలా తను సేవలను చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని తెలియ చేశారు. తను పార్టీకి చేసిన సేవలను గుర్తించి తనపై నమ్మకం ఉంచి ఇట్టి పదవిని మళ్లీ నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులకు ధన్యవాదాలు తెలియజేశారు.



# సేవే లక్ష్యంగాఅభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న క్యాసంపల్లి సర్పంచ్ అడపా శ్యామ్

**పదేళ్ల పాటు ఫీల్డ్ అసిస్టెంట్‌గా గ్రామ ప్రజల మధ్య సేవలు... నేడు సర్పంచ్‌గా గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తున్న యువ నాయకుడు**

**ఉపాధి హామీ పనుల నుంచి మౌలిక వసతుల వరకు ప్రతి రంగంలో ప్రత్యేక ముద్ర**

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ ఆదర్శ గ్రామ నిర్మాణానికి కృషి**

కామారెడ్డి రూరల్ మే 10 ప్రజా సంక్షేమ కామారెడ్డి మండలం క్యాసంపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న అడపా శ్యామ్ తన సేవాభావం, ప్రజల పట్ల ఉన్న అంకితభావంతో గ్రామ ప్రజల ప్రశంసలు అందుకుంటున్నారు. గ్రామ సమస్యలను దగ్గరగా తెలుసుకొని ప్రజలతో మమేకమై పనిచేస్తూ గ్రామాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని నిరంతరం కృషి చేస్తున్న ఆయన, నేడు యువ నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు పొందుతున్నారు. గత పది సంవత్సరాలుగా ఉపాధి హామీ పథకం కింద గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన అడపా శ్యామ్, గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారు. ఉపాధి హామీ పథకం పనులను పారదర్శకంగా అమలు చేస్తూ గ్రామంలోని పేద కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారు. ప్రతి కుటుంబానికి ఉపాధి లభించేలా కృషి చేస్తూ గ్రామ ప్రజలకు అండగా నిలిచారు. ఫీల్డ్ అసిస్టెంట్‌గా పనిచేసిన కాలంలో గ్రామంలో చెరువుల పూడికతీత, కాలువల నిర్మాణం, మట్టి రోడ్ల అభివృద్ధి, మొక్కల నాటకం, హరితహారం కార్యక్రమాలు, పారిశుధ్య పనులు, నీటి సంరక్షణ కార్యక్రమాలు, గ్రామ పరిశుభ్రత, వర్షపు నీటి నిల్వ పనులు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించారు. గ్రామంలోని అభివృద్ధి పనుల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచుతూ గ్రామాన్ని ముందంజలో నిలిపేందుకు కృషి చేశారు. అడపా శ్యామ్ సేవలను గుర్తించిన గ్రామ ప్రజలు ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆయనను భారీ మెజారిటీతో సర్పంచ్‌గా గెలిపించారు. ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచే గ్రామాభివృద్ధిపై పూర్తి దృష్టి సారించారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత గ్రామంలో తాగునీటి సదుపాయాల మెరుగుదల, సీసీ రోడ్ల నిర్మాణం, కాలువల అభివృద్ధి, వీధి దీపాల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, గ్రామ హరితహారం, పాఠశాలల అభివృద్ధి, అంగన్‌వాడీ కేంద్రాల మెరుగుదల, గ్రామ ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి మౌలిక వసతులు చేరేలా కృషి చేస్తూ, గ్రామ ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులతో సమన్వయం చేస్తున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా గ్రామ ప్రజల మధ్య విశేష ఆదరణ పొందుతున్నారు. అడపా శ్యామ్ గ్రామంలో జరిగే ప్రతి సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటూ గ్రామ యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు. యువతను సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేస్తూ గ్రామాభివృద్ధిలో వారి పాత్ర పెంచేందుకు కృషి చేస్తున్నారు. గ్రామంలో పండుగలు, జాతరలు, అవగాహన కార్యక్రమాలు, శుభ్రత కార్యక్రమాలు, హరితహారం వంటి కార్యక్రమాల్లో ప్రజలతో కలిసి పనిచేస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పటికప్పుడు స్పందిస్తూ గ్రామ ప్రజలకు ధైర్యం చెప్పే నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారు. ఎలాంటి రాజకీయ భేదాభిప్రాయాలు లేకుండా ప్రతి ఒక్కరిని కలుపుకొని



గ్రామాభివృద్ధి కోసం ముందుకు సాగుతున్నారు.

"గ్రామ ప్రజల ప్రేమ, ఆశీర్వాదాలతోనే నేను ఈ స్థాయికి వచ్చాను. క్యాసంపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం నా లక్ష్యం. ప్రజల సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతాను" అని సర్పంచ్ అడపా శ్యామ్ తెలిపారు. గ్రామ ప్రజలు కూడా అడపా శ్యామ్ సేవలను ప్రశంసిస్తూ, ఫీల్డ్ అసిస్టెంట్‌గా ఉన్నప్పటి నుంచే గ్రామానికి అంకితభావంతో పనిచేసిన ఆయన, నేడు సర్పంచ్‌గా గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నారని కొనియాడుతున్నారు.

సేవాభావం, కష్టపడి పనిచేసే తత్వం, ప్రజల పట్ల అంకితభావం, గ్రామాభివృద్ధిపై నిబద్ధతతో అడపా శ్యామ్ క్యాసంపల్లి గ్రామంలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొని ప్రజల మనసుల్లో నిలిచిపోయారు.

## నేటి నుంచి రాజరాజేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు



**సదాశివనగర్, మే 10 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గంగపుత్ర సంఘ సభ్యులు తెలిపారు. నేటి నుండి కార్యక్రమాలు ప్రారంభమవుతాయన్నారు. నేడు గణపతి పూజ, పుణ్యహవాఛానం, మంట దేవతార్చన, తీర్థ ప్రసాద వితరణ, ప్రతిష్ట విగ్రహాల ఊరేగింపు, సాయంత్రం మండపారాధన, జలదివాసము, ప్రదోషకాల పూజ, తీర్థ ప్రసాద వితరణ, 12న మంటపారాధన, అవాహిత దేవత హోమములు, మహాసభ స్వపనం, సాయంత్రం స్థాపిత దేవత పూజలు, శయ్యాది వాస, ధాన్యది, పల, పుష్పాది వాసములు, తీర్థ ప్రసాద వితరణ, 13న ఉదయం 10:30 నిమిషాలకు యంత్ర ప్రతిష్ట అనంతరం విగ్రహ ప్రతిష్టాపన, మహా పూర్ణాహుతి, మహాదాశీర్వచనం, 14న ఉదయం 9 :30 నిమిషాలకు పార్వతి రాజరాజేశ్వర స్వామి కళ్యాణోత్సవం, వైదిక నిర్వహణ, పాలోజ్జుల శ్రీనివాస్ శర్మచే నిర్వహించనున్నారు. సాయంత్రం ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, 15 శుక్రవారం ఉదయం గంగా మాత బోనాలు సమర్పణ, తెప్పోత్సవం, సాయంత్రం గ్రామదేవతలకు (అమ్మ వార్ల) కు బోనాల సమర్పణ, అన్న ప్రసాద వితరణ నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని, మండలాల్లోని, గ్రామంలోని భక్తులు ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని గంగపుత్ర సంఘ సభ్యులు తెలిపారు.ద

## ప్రధాని నరేంద్ర మోదీ సభకు గాంధారి నుంచి భారీగా తరలిన బీజేపీ శ్రేణులు



**గాంధారి, మే 10 (ప్రజాజ్యోతి)** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్న 'జన ఆగ్రహ సభ'కు గాంధారి మండలానికి చెందిన బీజేపీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. ఆదివారం మండల కేంద్రం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రత్యేక వాహనాల్లో సభకు బయలుదేరారు.ఈ యాత్రను బీజేపీ గాంధారి మండల అధ్యక్షుడు ఈకొల మధుసూదన్ రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా నిర్వహిస్తున్న జన ఆగ్రహ సభకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగాన్ని వినేందుకు మండలంలోని పలు గ్రామాల నుంచి కార్యకర్తలు స్వచ్ఛందంగా తరలివస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు సాయి బాబా, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, బీజేపీ కౌన్సిల్ సభ్యుడు మాచర్ల శ్రీకాంత్, సీనియర్ నాయకుడు సాయ గౌడ్‌తో పాటు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సభకు బయలుదేరిన సందర్భంగా కార్యకర్తలు "భారత్ మాతాకీ జై", "మోదీ జీకి జై", "బీజేపీ జిందాబాద్" అంటూ నినాదాలు చేయడంతో గాంధారి ప్రాంతం రాజకీయ సందడితో మారుమోగింది.ద

# హైదరాబాద్‌లో ప్రధాని నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభకు తరలిన బీజేపీ శ్రేణులు

**ఇస్రోజీవాడి సహా కామారెడ్డి మండలంలోని పలు గ్రామాల నుంచి ఉత్సాహంగా బయలుదేరిన నాయకులు, కార్యకర్తలు**

**కామారెడ్డి రూరల్ మే 10 ప్రజా జ్యోతి** హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ భారీ బహిరంగ సభకు కామారెడ్డి మండలంలోని ఇస్రోజీవాడి గ్రామం సహా పలు గ్రామాల నుంచి భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున బయలుదేరారు. గ్రామాల్లో ఉదయం నుంచే బీజేపీ శ్రేణుల సందడి నెలకొనగా పార్టీ జెండాలు, బ్యానర్లు, నినాదాలతో కార్యకర్తలు ఉత్సాహంగా సభకు తరలివెళ్లారు. ప్రధాని నరేంద్ర మోదీ సభను విజయవంతం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న బీజేపీ నాయకులు మండల వ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామాల వారీగా కార్యకర్తలను సమీకరించి ప్రత్యేక వాహనాలు, బస్సులు ఏర్పాటు చేసి హైదరాబాద్‌కు పంపించారు. ఇస్రోజీవాడి గ్రామంలో యువత, మహిళలు, రైతులు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో ఒకచోట చేరి "మోదీ.. మోదీ", "భారత్ మాతాకీ జై", "జై శ్రీరామ్" నినాదాలతో సభకు బయలుదేరడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ దేశాభివృద్ధి, జాతీయ సమగ్రత, ప్రజా సంక్షేమం కోసం ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాల వల్ల పేదలు, రైతులు, మహిళలు, యువతకు మేలు జరుగుతోందని తెలిపారు. దేశాన్ని ప్రపంచ స్థాయిలో మరింత బలంగా




నిలబెట్టిన నాయకుడు మోదీ అని కొనియాడారు.

ఇక హైదరాబాద్‌లో జరిగే ఈ బహిరంగ సభ చారిత్రాత్మకంగా నిలవబోతుందని, తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి లక్షలాది మంది ప్రజలు, పార్టీ కార్యకర్తలు హాజరవుతున్నారని నాయకులు పేర్కొన్నారు. కామారెడ్డి మండలంలోని పలు గ్రామాల నుంచి కూడా కార్యకర్తలు భారీగా తరలివెళ్లడం బీజేపీ బలాన్ని చాటుతోందని అన్నారు. ఇస్రోజీవాడి గ్రామంలో సభకు బయలుదేరే ముందు స్థానిక బీజేపీ నాయకులు కార్యకర్తలకు సూచనలు చేస్తూ క్రమశిక్షణతో కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. గ్రామ ప్రజలు కూడా కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలుపుతూ సభ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. యువమోర్చా, మహిళా మోర్చా, బూత్ స్థాయి నాయకులు, పార్టీ సీనియర్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మరోవైపు కామారెడ్డి మండలంలోని వివిధ గ్రామాల నుంచి బయలుదేరిన వాహనాలతో రహదారులన్నీ కాషాయమయంగా మారాయి. కార్యకర్తలు పార్టీ జెండాలు ఊపుతూ ఉత్సాహంగా నినాదాలు చేయడం కనిపించింది. గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొనగా సభకు వెళ్తున్న బీజేపీ శ్రేణులకు స్థానిక ప్రజలు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అనిల్ రెడ్డి అధ్యక్షులు పర్స మైపాల్, బూత్ అధ్యక్షులు ప్రశాంత్, బీజేవైఎం మండల అధ్యక్షుడు చిన్న మైపాల్, కామారెడ్డి మండల అధ్యక్షులు శ్రీధర్‌తో పాటు కార్యకర్తలు అనిల్ రెడ్డి, ప్రశాంత్, గోవిందు, రాజలింగం, నాగులు, రవి, మల్లీ, గంగయ్య, గర్గుల్ గ్రామంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివెళ్లారు.

బీజేపీ శ్రేణుల భారీ తరలింపుతో ఇస్రోజీవాడి గ్రామం సహా మండలంలోని పలు గ్రామాల్లో రాజకీయ ఉత్సాహం నెలకొంది. పార్టీ నాయకులు కార్యకర్తలకు మార్గదర్శకాలు అందిస్తూ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో యువత ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## గురు రాఘవేంద్ర కాలనీలో ఘనంగా మదర్స్ డే వేడుకలు



**తల్లుల సేవలను స్మరించుకుంటూ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించిన కాలనీ వాసులు**

**పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి ఆనందం పంచుకున్న తల్లిదండ్రులు**

**కామారెడ్డి రూరల్ మే 10 ప్రజా జ్యోతి** కామారెడ్డి పట్టణంలోని గురు రాఘవేంద్ర కాలనీలో మదర్స్ డే సందర్భంగా కాలనీ వాసులు ఘనంగా వేడుకలు నిర్వహించారు. తల్లుల ప్రేమ, త్యాగం, సేవలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కాలనీలో పండుగ వాతావరణం నెలకొనగా కుటుంబ సభ్యుల సందడితో కార్యక్రమం ఆహ్లాదకరంగా సాగింది. మదర్స్ డే వేడుకల సందర్భంగా పిల్లలు తమ తల్లులతో కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. చిన్నారులు తమ తల్లులపై ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. తల్లుల సేవలను కొనియాడుతూ పలువురు పిల్లలు కవితలు, సందేశాలు చెప్పి అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ పెద్దలు మాట్లాడుతూ తల్లి ప్రేమకు ప్రపంచంలో ఎలాంటి ప్రతిఫలం లేదని పేర్కొన్నారు. కుటుంబ వ్యవస్థ బలంగా ఉండటానికి తల్లుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. తల్లులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మహిళలు, యువత కలిసి వినోదాత్మక ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. చిన్నారులు పాటలు, నృత్యాలతో సందడి చేయగా కాలనీ వాసులు చప్పట్లతో వారిని ప్రోత్సహించారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న ప్రతి తల్లికి శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. కాలనీ వాసులు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు, పిల్లలు కలిసి ఆనందంగా గడపడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. మదర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఈ వేడుక కాలనీ ప్రజల్లో ఆనందాన్ని నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు మరియు కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్ర మోదీ సభకు రాఘవపూర్ నుంచి భారీగా తరలిన బీజేపీ శ్రేణులు

**గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా బయలుదేరిన కార్యకర్తలు**

**మోదీ సభ విజయవంతం కావాలని ఆకాంక్షించిన నాయకులు**

**కామారెడ్డి రూరల్ 10 మే ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం రాఘవపూర్ గ్రామం నుండి ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్న భారీ బహిరంగ సభకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బయలుదేరారు. గ్రామంలో ఉదయం నుంచే బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహ వాతావరణం నెలకొనగా కార్యకర్తలు పార్టీ జెండాలతో నినాదాలు చేస్తూ సభకు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు, యువకులు, కార్యకర్తలు సమిష్టిగా పాల్గొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశ అభివృద్ధి కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో సభకు భారీ సంఖ్యలో తరలివెళ్లినట్లు నాయకులు తెలిపారు.

గ్రామం నుండి ప్రత్యేక వాహనాల్లో కార్యకర్తలు బయలుదేరగా




బీజేపీ జెండాలు, నినాదాలతో గ్రామంలో రాజకీయ ఉత్సాహం కనిపించింది. యువత పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎడ్ల వీనిల నరేష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామీణ ప్రాంతాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా బీజేపీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువకులు, మహిళలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గర్గుల్ గ్రామ అభివృద్ధికి మార్గదర్శిగా నిలిచిన యువనేత చింతల రవితేజ గౌడ్

అతి చిన్న వయసులోనే ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు సాధించిన మాజీ సర్పంచ్

"ప్రజల కష్టమే నా కష్టం

గ్రామ అభివృద్ధే నా లక్ష్యం" అనే నినాదంతో సేవా కార్యక్రమాల్లో ముందుండే యువ నాయకుడు

అభివృద్ధి, సేవ, మానవత్వం, గ్రామ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ప్రజానాయకుడు

**కామారెడ్డి రూరల్ మే 10 ప్రజా జ్యోతి** కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామానికి చెందిన యువనేత, మాజీ సర్పంచ్ చింతల రవితేజ గౌడ్ అతి చిన్న వయసులోనే ప్రజా సేవా రంగంలో అడుగుపెట్టి గ్రామ ప్రజల విశ్వాసాన్ని సంపాదించుకుని ఆదర్శ నాయకుడిగా ఎదుగుతున్నారు. గ్రామ ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ ప్రతి కష్టసుఖంలో అండగా నిలవడం ద్వారా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. రాజకీయాన్ని అధికారంగా కాకుండా బాధ్యతగా భావిస్తూ ప్రజలకు సేవ చేయడమే తన ధ్యేయమని నిరూపిస్తూ సేవా కార్యక్రమాల్లో నిరంతరం ముందుండటం ఆయన ప్రత్యేకతగా నిలుస్తోంది. గ్రామ ప్రజల అవసరాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం ద్వారా ప్రజల మన్ననలు పొందుతున్నారు. "ప్రజల కష్టమే నా కష్టం -- గ్రామ అభివృద్ధే నా లక్ష్యం" అనే నినాదంతో ముందుకు సాగుతున్న రవితేజ గౌడ్ గ్రామంలో ప్రతి కుటుంబానికి చేరువై ప్రజల నమ్మకాన్ని సంపాదించారు. పేదల సమస్యల పరిష్కారం, యువత అభివృద్ధి, మహిళల సంక్షేమం, రైతుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ నిజమైన ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారు. గత ఐదు సంవత్సరాల పాటు గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు నిర్వహించిన సమయంలో గ్రామాభివృద్ధి కోసం ఆయన చేసిన కృషి గర్గుల్ గ్రామ చరిత్రలో ప్రత్యేక అధ్యాయంగా నిలిచిపోయిందని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. గ్రామంలో సీసీ రోడ్లు, కాలువలు, అంతర్గత రహదారులు, పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు, పాఠశాలల అభివృద్ధి, దేవాలయాల అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాను ప్రజల సహకారంతో విజయవంతంగా అమలు చేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించారు.గ్రామంలోని ప్రతి వాడలో అభివృద్ధి పనులు చేపట్టి గ్రామ ప్రజలకు మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకువచ్చారు. గ్రామంలో పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలో తాగునీటి సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టి ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా అందేలా కృషి చేశారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కరించేలా సమన్వయం చేయడంలో ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారు. గ్రామంలో అవతారి మెహర్ బాబా సెంటర్ వద్ద ప్రజల సొంత నిధులతో నిర్మించిన గదుల నిర్మాణానికి ఆయన కీలక సహకారం అందించారు. గ్రామ అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం అవసరమని భావిస్తూ ప్రతి కార్యక్రమాన్ని గ్రామ ప్రజలతో కలిసి నిర్వహించడం ఆయన నాయకత్వ లక్షణాన్ని చాటుతోంది. గ్రామంలో సామాజిక ఐక్యతను పెంపొందించేందుకు అనేక కార్యక్రమాలు నిర్వహించారు.

పేద కుటుంబాలకు ఆర్థిక సాయం అందించడం, నిరుపేద యువతుల వివాహాలకు పుస్తె మట్టలు, దుస్తులు అందించడం, అనాథ కుటుంబాలకు చేయూత ఇవ్వడం వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తూ ప్రజల ప్రేమాభిమానాలు పొందుతున్నారు. గ్రామానికి చెందిన పెళ్లికూతురు శ్రావణికి పుస్తె మట్టలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో ఏ కుటుంబానికి అవసరం వచ్చినా ముందుండి సహాయం చేయడం ఆయన గొప్ప మనసుకు నిదర్శనమని గ్రామ ప్రజలు చెబుతున్నారు. విద్యారంగ అభివృద్ధికి కూడా ఆయన విశేష కృషి చేశారు. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం ఏర్పాటు చేయాలని గ్రామస్తుల సహకారంతో తీర్మానం చేయడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే ఉద్దేశంతో పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపారు. పుట్టినరోజు సందర్భంగా ఎస్సీ కాలనీ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేయడం, విద్యార్థులకు పుస్తకాలు, విద్యా సామగ్రి అందించడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. కరోనా కష్టకాలంలో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో అనేక కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సేవా భావాన్ని చాటుకున్నారు. ఆ సమయంలో ప్రజలకు ఆహారం, మందులు, ఇతర అవసరాల కోసం ముందుండి సహాయం అందించి గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. కరోనా సమయంలో ఆయన చేసిన సేవలను గ్రామ ప్రజలు ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా ఆయన చురుకుగా పాల్గొంటున్నారు. గ్రామంలోని ఊరడం సమీపంలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో శివలింగ ప్రతిష్టాపన, ఆలయ శిఖర నిర్మాణ కార్యక్రమాలకు తన వంతు సహకారం అందించారు. ఆలయ అభివృద్ధికి స్వంతంగా వేల రూపాయల విరాళం అందించి భక్తి భావాన్ని చాటుకున్నారు. గ్రామంలో జరిగే ప్రతి ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటూ గ్రామ ఐక్యతను బలోపేతం చేస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి సంవత్సరం గ్రామంలో మట్టి వినాయకులను మాత్రమే ప్రతిష్టించాలని ప్రజల్లో అవగాహన కల్పించారు. పర్యావరణ హిత కార్యక్రమాల్లో యువతను భాగస్వామ్యం చేస్తూ గ్రామంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేశారు. యువత అభివృద్ధికి, క్రీడలకు ప్రోత్సాహం అందించడంలో కూడా రవితేజ గౌడ్ ముందున్నారు. గర్గుల్ ప్రీమియర్ లీగ్ జి పి ఎల్ క్రికెట్ టోర్నమెంట్ల నిర్వహణకు తన వంతు ఆర్థిక సహాయం అందించడంతో పాటు యువకులకు క్రీడా సామగ్రి పంపిణీ చేశారు. గ్రామ యువత క్రీడల్లో రాణించాలని ప్రోత్సహిస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తున్నారు. "గ్రామంలో ఏ కార్యక్రమమైనా, ఎవరికైనా అవసరం వచ్చినా ముందుండి సహాయం చేయడం నా బాధ్యత" అని ఆయన చెప్పడం గ్రామ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంటోంది. గ్రామంలో జరిగే ప్రతి సామాజిక, సాంస్కృతిక, ఆధ్యాత్మిక కార్యక్రమంలో చురుకుగా పాల్గొంటూ యువతను సమాజ సేవ వైపు నడిపిస్తున్నారు. మహిళా సంఘాలకు ప్రోత్సాహం అందించడం, రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం, ప్రభుత్వ పథకాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకోవడం వంటి కార్యక్రమాల్లో ఆయన ప్రత్యేక పాత్ర పోషించారు.




గ్రామ అభివృద్ధిలో ఆయన చేసిన కృషికి గుర్తింపుగా గర్గుల్ గ్రామపంచాయతీ ఐదు సంవత్సరాల కాలంలో ఆరు సార్లు ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు అందుకోవడం విశేషం. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ గ్రామాన్ని సందర్శించి ప్రశంసించడం గ్రామ ప్రజల్లో ఆనందాన్ని నింపింది. గ్రామం అభివృద్ధి దిశగా సాగుతున్న తీరు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం గర్గుల్ గ్రామ ప్రజలకు గర్వకారణంగా మారింది. సర్పంచ్ పదవిలో ఉన్న నాలుగు నుండి ఐదు నెలల కాలంలోనే గ్రామానికి రూ.1 కోటి 20 లక్షల నిధులు తీసుకురావడం ఆయన నాయకత్వ ప్రతిభకు నిదర్శనమని గ్రామ పెద్దలు పేర్కొంటున్నారు. గ్రామంలో శాంతి సామరస్య వాతావరణం కొనసాగేందుకు నిరంతరం కృషి చేస్తూ ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తున్నారు.
ప్రస్తుతం గ్రామ సర్పంచ్‌గా చింతల దివ్య బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో రవితేజ గౌడ్ చురుకుగా పాల్గొంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. పదవిలో ఉన్నప్పుడు మాత్రమే కాకుండా పదవి ముగిసిన తర్వాత కూడా అదే సేవా స్ఫూర్తితో ప్రజలకు అందుబాటులో ఉండడం ఆయన ప్రత్యేకతగా నిలిచింది. ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తూ, ప్రతి ఇంటి మనిషిగా మారి, సమస్యలను తన సమస్యలుగా భావిస్తూ సేవా కార్యక్రమాల్లో నిరంతరం పాల్గొంటున్న మాజీ సర్పంచ్ చింతల రవితేజ గౌడ్ నిజమైన ప్రజా నాయకుడని గ్రామ ప్రజలు కొనియాడుతున్నారు. గ్రామ అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న కృషి యువతకు ఆదర్శంగా నిలుస్తోందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. "సేవ చేయడానికి పదవి అవసరం లేదు... మనసుంటే చాలు" అనే భావనతో ముందుకు సాగుతున్న యువనేత చింతల రవితేజ గౌడ్ భవిష్యత్తులో మరింత ఉన్నత రాజకీయ స్థాయికి ఎదిగి ప్రజలకు ఇంకా ఎక్కువ సేవ చేయాలని గ్రామ ప్రజలు ఆకాంక్షిస్తున్నారు. గర్గుల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే నాయకుడిగా ఆయన పేరు నిలిచిపోతుందని గ్రామ పెద్దలు, యువత, మహిళలు అభిప్రాయపడుతున్నారు.

# ధర్మరావుపేటలో అంగరంగ వైభవంగా వివాహ వేడుక

పెళ్లి కార్యక్రమానికి హాజరైన ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

గ్రామ సర్పంచ్ ఉమర్‌తో కలిసి నూతన దంపతులకు ఆశీర్వాదాలు అందించిన ప్రముఖులు

బంధుమిత్రులు, గ్రామ ప్రజల సందడితో కళకళలాడిన వివాహ మహోత్సవం



**సదాశివ నగర్ మే 10 ప్రజా జ్యోతి** సదాశివనగర్ మండలం ధర్మరావుపేట గ్రామంలో ఈరోజు నిర్వహించిన వివాహ వేడుక అత్యంత ఘనంగా జరిగింది. సంప్రదాయ వాతావరణంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన ఈ పెళ్లి కార్యక్రమానికి ఎల్లారెడ్డి మాజీ శాసనసభ సభ్యులు జాజాల సురేందర్ ముఖ్య అతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గ్రామ సర్పంచ్ ఉమర్‌తో పాటు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, మహిళలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. వివాహ వేడుక సందర్భంగా మండపాన్ని విద్యుత్ దీపాలతో, పూలతో ప్రత్యేకంగా అలంకరించగా వేడుకలు ఎంతో వైభవంగా సాగాయి. ఉదయం నుంచే బంధుమిత్రులు, గ్రామ ప్రజలు వివాహ వేడుకకు తరలివచ్చి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళ వాయిద్యాలు, సంప్రదాయ కార్యక్రమాల నడుమ వివాహ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. ఈ సందర్భంగా జాజాల సురేందర్ మాట్లాడుతూ వివాహం అనేది రెండు కుటుంబాల కలయిక మాత్రమే కాకుండా సమాజంలో బంధాలను మరింత బలపరిచే పవిత్ర వేడుక అని పేర్కొన్నారు. నూతన దంపతులు సుఖసంతోషాలతో జీవిస్తూ కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. గ్రామ ప్రజలతో ఆత్మీయంగా మాట్లాడి వారి సమస్యలు, గ్రామ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సర్పంచ్ ఉమర్ మాట్లాడుతూ గ్రామంలో జరిగే సామాజిక కార్యక్రమాలు గ్రామ ఐక్యతకు ప్రతీకలుగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి కుటుంబం ఆనందంలో గ్రామ ప్రజలు భాగస్వాములు కావడం గ్రామ సంస్కృతికి నిదర్శనమని పేర్కొన్నారు. వివాహ వేడుకను విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. వివాహ వేడుకలో పాల్గొన్న అతిథులకు ప్రత్యేక విందు ఏర్పాటు చేయగా, బంధుమిత్రులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. యువకులు కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొని వచ్చిన అతిథులకు సౌకర్యాలు కల్పించారు. మహిళలు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకకు మరింత శోభ తీసుకొచ్చారు. గ్రామ ప్రజలు మాట్లాడుతూ జాజాల సురేందర్ గ్రామ కార్యక్రమాలకు హాజరవుతూ ప్రజలతో ఆత్మీయ సంబంధాలు కొనసాగించడం ఆనందంగా ఉందన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి కష్టసుఖాల్లో భాగస్వామిగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, యువకులు, మహిళా సంఘ సభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివాహ వేడుక సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొని సందడి నెలకొంది.

# రావుట్ల సబ్ స్టేషన్ లైట్లు వితరణ చేసిన సర్పంచ్ కొడిగెల రాజ్ కుమార్

**సిరికొండ ( ప్రజా జ్యోతి)మే** 10 సిరికొండ మండలంలోని రావట్ల గ్రామంలో సబ్ స్టేషన్ లో లైట్లు లేనందువలన విధి నిర్వహణలో కష్టమవుతుందని సర్పంచ్ కి తెలియజేసిన లైన్మెన్ గంగా సింగ్, జూనియర్ లైన్మెన్ రమేష్ గ్రామసర్పంచ్ వివరించగా స్పందించిన సబ్ స్టేషన్ కు లైట్లు జరిగింది క సబ్ స్టేషన్ కు లైట్లు అందజేసిన గ్రామ సర్పంచ్ కొడుకల రాజ్ కుమార్ కు, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడు కు వార్డ్ నెంబర్లు సతీష్,శంకర్ వారి పాలవర్గ సభ్యులకు ట్రాన్స్కో డిపార్ట్మెంట్ తరఫున ధన్యవాదాలు తెలియజేశారు



# నేరాల నియంత్రణకు సీసీటీవీలే రక్షణ కవచం: కమ్మర్‌పల్లి ఎస్సై జి. అనిల్ రెడ్డి




**కమ్మర్‌పల్లి ( ప్రజాజ్యోతి ) మే - 10** : నేర రహిత సమాజం మరియు మాదకద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా ఇనాయత్ నగర్ గ్రామంలో శనివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్సై శ్రీ జి. అనిల్ రెడ్డి గారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై, ప్రజలకు కీలక సూచనలు చేశారు. ? సీసీటీవీ కెమెరాలు పోలీసులకు మూడవ కన్నులా పనిచేస్తాయని, నేరస్తులను పట్టుకోవడంలో ఇవి అత్యంత కీలమని ఎస్సై పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లు, దుకాణాల వద్ద కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ?యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. గంజాయి వంటి వ్యసనాల వల్ల జీవితాలు చిన్నాభిన్నం అవుతాయని హెచ్చరించారు. ? గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలు జరిగినా, డ్రగ్స్ విక్రయాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన హామీ ఇచ్చారు. ?ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, స్థానిక యువత మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొని, పోలీసు యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

# గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలి..

ఎస్సై సాయన్న...



**రుద్రూర్, మే 10 (ప్రజా జ్యోతి)** : "మన ఊరు -- మన భద్రత, మన బాధ్యత" కార్యక్రమంలో భాగంగా రుద్రూర్ మండలంలోని బొప్పాపూర్ గ్రామంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన సమావేశం నిర్వహించారు. గ్రామ భద్రతలో సీసీ కెమెరాల ప్రాధాన్యాన్ని రుద్రూర్ ఎస్సై సాయన్న వివరించారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాల ద్వారా నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో భద్రతాభావం పెరుగుతుందన్నారు. అదేవిధంగా రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అలివేలు మంగమ్మ 13.వ వార్షికోత్సవం చాలా ఘనంగా నిర్వహించారు...



**ప్రజా జ్యోతి బోధన్ మే.10..** నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని ఆచనపల్లి ఒకటో వార్డులో అలివేలు మంగమ్మ కళ్యాణం మహోత్సవం భాజా భజంత్రీలతో అంగరంగ వైభవంగా కళ్యాణం తెరిపించారు ఇట్టి కళ్యాణానికి ఆలయ కమిటీ ముఖ్య దాతలు సాంబిరెడ్డి వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి రామకృష్ణ చింటు శ్రీకాంత్ రెడ్డి సుబ్బిరెడ్డి ఆచన్పల్లి గ్రామ కమిటీ సభ్యులందరూ కలిసి అలివేలు మంగమ్మ 13వ వార్షికోత్సవం చాలా అంగరంగ వైభవంగా జరిపించారు అమ్మవారి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం జరిగింది ఇట్టి అన్నదాన కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి అన్న ప్రసాద్ స్వీకరించడం జరిగింది

# తెలంగాణ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానన్నీ అమలు చేయడం సరికాదు

ఇంటర్మీడియట్ వ్యవస్థను రద్దు చేసే యోచనను విరమించుకోవాలి - ఎస్ఎఫ్ఐ డిమాండ్




**నిజామాబాద్ అర్బన్ ప్రజాజ్యోతి మే 10** రాష్ట్రంలో దశాబ్దాలుగా విద్యా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న ఇంటర్మీడియట్ వ్యవస్థను రద్దు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేయడాన్ని నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నిజామాబాద్ జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నిర్ణయం విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టడమేనని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాచకొండ విఘ్నేష్ ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విఘ్నేష్ మాట్లాడుతూ.. విద్యా రంగంలో సంస్కరణల పేరుతో ఇంటర్మీడియట్ బోర్డును నిర్వీర్యం చేయడం సరికాదని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు, పేద విద్యార్థులకు ఉన్నత విద్యా ప్రవేశానికి ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకం. సరైన ప్రత్యామ్నాయం చూపకుండా, విద్యావేత్తలతో చర్చించకుండా ఏకపక్షంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం విద్యా వ్యవస్థను గందరగోళానికి గురిచేస్తుందని ఆయన హెచ్చరించారు. అశాస్త్రీయ నిర్ణయాలు ఆపాలివిద్యార్థులకు నష్టం కలిగించేలా ఇంటర్ వ్యవస్థ రద్దు ఆలోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలి. ప్రభుత్వ కాలేజీల బలోపేతం ఉన్న వ్యవస్థను రద్దు చేయడం కంటే, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలి. విద్యార్థి వ్యతిరేక విధానాలు విడనాడాలి కార్పొరేట్ శక్తులకు మేలు చేసేలా కాకుండా, సామాన్య విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలి. ఇంటర్ వ్యవస్థను రద్దు చేసే ప్రయత్నాలను ప్రభుత్వం మానుకోకపోతే, విద్యార్థి లోకాన్ని ఏకం చేసి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# బోధనలో భీతపోర్స్ మెరుపు దాడులు 30 లక్షల విలువ చేసే గుట్కా స్వాధీనం..




**ప్రజా జ్యోతి బోధన్. మే 10..** నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలో గుట్కాపై చిత్తాపూర్ మెరుపు దాడులు చేపట్టినారు చీపుటిని దాడిలో 30 లక్షల విలువచేసే గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు సిపి సాయి చైతన్య ఎల్లోడించారు నిజాంబాద్ పోలీస్ కమిషనర్ ఈ సాయి చైతన్య ఆదేశాల మేరకు. ఇన్చార్జి మస్తాన్ అలీ ఆధ్వర్యంలో చిత్తాపూర్ బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆచంపల్లి గ్రామంలో మెరుపు దాడులు నిర్వహించారు ఈ సందర్భంగా హెచ్ కే జి ఎస్ షాప్ డంపుతో మటన్ షాప్ లొ అక్రమంగా నిలువ ఉంచిన భారీ మొత్తంలో గుట్కా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్న గుట్కా సరుకుల అంచన విలువ 30 లక్షలు. ఉన్నట్లు ఆయన తెలిపారు ప్రజల ఆరోగ్యానికి హానికరమైన గుట్కా పొగాకు పై ఉత్పత్తులు విక్రయాలు ప్రజలపై ప్రభావం చూపుతాయని నిలువలు విక్రయాలు పోలీస్ శాఖ కఠినమైన చర్యలు తీసుకుంటారని తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు స్వాధీనం చేసుకున్న సర్కులు తదుపరి చట్టుపరమైన చర్యల నిమిత్తం బోధన్ పోలీస్ స్టేషన్ టౌన్ ఎస్హెచ్ఓ వెంకట్ నారాయణకు అప్పగించినట్లు ఆయన తెలిపారు

# సికింద్రాబాద్ పెరేడ్ గ్రౌండ్ జరిగే ప్రధాని మోడీ సభకు సిరికొండ బిజెపి నాయకులులి



**సిరికొండ( ప్రజా జ్యోతి)మే 10** సిరికొండ మండల బిజెపి నాయకులు ఈరోజు సికింద్రాబాద్ ఫెరేడ్ గ్రౌండ్ భారతీయ జనతా పార్టీ భారీ బహిరంగ సభకు సిరికొండ మండల కేంద్రం నుంచి బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు హిందూ బంధువులు ఉత్సాహంగా బయలుదేరారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నక్క రాజేశ్వర్ మండల అధ్యక్షులు సంజీవరెడ్డి బిజెపి నాయకులు ధర్పల్లి బాబురావు, కనుగందుల గోపి, అల్లూరి రాజేశ్వరరెడ్డి,రామస్వామి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ హయాంలో అన్నదాతలకు తప్పని తిప్పలు

-మొదటిపేజీ తరువాయి

తెలిపారు. ఆదివారం ఆయన వేల్పూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం వడ్లు కొనుగోలు చేస్తామని ప్రకటించి కేంద్రాలు తెరిచే సరికి 15 రోజులు, గన్నీ బ్యాగులు వచ్చేసరికి వారం, కాంటా పెట్టేసరికి మరో వారం అన్నట్లుగా 20 రోజుల పాటు కావాలనే జాప్యం చేసిందని ఆరోపించారు. మద్దతు ధర రూ.2,390 ఉండగా ప్రభుత్వ జాప్యం భరించలేక రైతులు గత్యంతరం లేక ప్రైవేట్ వ్యక్తులకు రూ.1,750 నుంచి రూ. 1900లకే అమ్ముకుంటున్నారని, దీంతో ఎకరాకు సుమారు రూ.15వేలు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైస్‌మిల్లర్లు ప్రభుత్వాన్ని శాసిస్తున్నారని, తరుగు పేరుతో 40 కిలోలకు 5 కిలోల అదనపు వడ్లు (క్వింటాలుకు 12.5 కిలోలు) దోచుకుంటున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో ఇది కేవలం 1.5 కిలోలు మాత్రమే ఉండేదని గుర్తు చేశారు.

**ఫోన్ ఎత్తని కలెక్టర్..**

రైతుల సమస్యలపై మాట్లాడేందుకు కలెక్టర్‌కు ఫోన్ చేస్తే లిఫ్ట్ చేయడంలేదని, కనీసం స్పందించే తీరిక కూడా లేదని ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది ప్రభుత్వ పాలసీలో భాగమేనని పేర్కొన్నారు. వడ్ల కొనుగోలు వేగవంతం చేయాలని, రవాణాకు లారీలను పెంచాలని, గన్నీ బ్యాగుల కొరత తీర్చాలని, తరుగును తగ్గించి, పాత పద్ధతిలోనే వడ్లు సేకరించాలని, దొడ్డు రకానికి గ్రేడ్ -1 రేటుతో పాటు రూ.500 బోనస్ వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల పక్షాన పోరాడేందుకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ మెడలు వంచి రైతులకు న్యాయం చేసే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. సోమవారం ఉదయం 10 గంటలకు మోర్తాడ్ మండల కేంద్రంలో ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్‌రెడ్డి, దొన్కంటి నర్సయ్య, ఏలియా, పూర్ణానందం, నర్సారెడ్డి, దేవేందర్, రాజాగౌడ్, రేగుల్ల రాములు, డొల్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

# పడిపోతున్న భూగర్భ జలాలు

-మొదటిపేజీ తరువాయి

వరకు ఇసుక తవ్వాలన్న దానిపై కొన్ని నిబంధనలు ఉన్నాయి. కానీ, వాటిని ఉల్లంఘిస్తూ కొనసాగుతున్న తవ్వకాలతో మంజీర తీర ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. మంజీర నదీ గర్భంలోకి చొచ్చుకుపోయి ఇసుక తవ్వకాలు జరుపుతున్నారు. నిర్దేశిత లోతుకంటే ఎక్కువ లోతులో ఇసుక తీస్తున్నారు. ఇసుక వాహనాలు వెళ్లేందుకు నదిలో పెద్దపెద్ద ర్యాంప్‌లను నిర్మించారు. ఇసుక ర్యాంప్‌లు, లోతైన తవ్వకాలతో నదీ స్వరూపమే మారిపోతున్నది. వందలాది భారీ వాహనాలతో ఇసుక రవాణాపై నియంత్రణ ఉండడం లేదన్న ఫిర్యాదులను అధికారులు పట్టించుకోవడం లేదు.

**అడుగంటుతున్న భూగర్భ జలాలు..**

ఇసుక క్వారీలు స్థానిక రైతులు, ప్రజల పాలిట శాపంగా మారాయి. నదిలో లోతుగా తవ్వడం వల్ల మంజీరా తీరంలో నీటి మట్టాలు గణనీయంగా తగ్గిపోతున్నాయి. ఇప్పటికే అనేక చోట్ల భూగర్భ జలాలు పడిపోయాయని రైతులు వాపోతున్నారు. ఈసారి వర్షాలు ఆలస్యంగా వస్తే.. పంటల సాగుకు ఇబ్బందులు తప్పవని ఆందోళన చెందుతున్నారు. ఇసుక తవ్వకాలతో పాటు వాహనాల వల్ల పైప్‌లైన్లు ధ్వంసమవుతున్నాయని చెబుతున్నారు. మంజీరలో ప్రస్తుతం జరుగుతున్న ఇసుక తవ్వకాలకు సమీపంలోనే కారేగాం, హంగర్గా, సుంకిని ఎత్తిపోతల పథకాలు ఉన్నాయి. ఇప్పుడు నదిలో ఇసుక మాఫియా చర్యలతో ఎత్తిపోతల పథకాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందన్న ఆందోళన వ్యక్తమవుతున్నది.

**ధ్వంసమవుతున్న రోడ్లు..**

ఒకే మండలం నుంచి రోజూ వందలాది భారీ వాహనాలతో ఇసుక రవాణా జరుగుతుండడంతో పొతంగల్, కోటగిరి మండలాల్లో రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన రహదారులు ధ్వంసమవుతున్నాయి.

# ధూప్య తాండ తండా యువకుడికి ఎస్బిఐలో క్లర్క్ ఉద్యోగం



**సిరికొండ( ప్రజా జ్యోతి )మే 10** సిరికొండ మండలం ధూప్య తాండ గ్రామంలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన మలావత్ దేవిదాస్ - జయ దంపతుల కుమారుడు మలావత్ నవీన్ ఎస్బిఐలో క్లర్క్ ఉద్యోగం సాధించారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాలావత్ చందర్ నాయక్, మాట్లాడుతూ గ్రామంలో యువకులు మంచి ఉద్యోగాలు సాధిస్తూ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు ఈ సందర్భంగా ఎస్బిఐలో ఉద్యోగం పొందిన మాలావత్ నవీన్ నాయక్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ వార్డ్ నెంబర్లు మరియు గ్రామ పెద్దలు తండావాసులు పాల్గొన్నారు

# జోయలుక్కాస్‌లో ఘనంగా మదర్స్ డే వేడుకలు.




**ఎడపల్లి మే 10 (ప్రజాజ్యోతి)** మాతృమూర్తుల సేవలను స్మరించుకుంటూ నిజామాబాద్ పట్టణంలోని జోయలుక్కాస్ షోరూం ఆధ్వర్యంలో ఆదివారం మదర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షోరూం ను ప్రత్యేకంగా అలంకరించి, వచ్చిన మహిళలకు పుష్పాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లులతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. మాతృత్వం గొప్పదనాన్ని కొనియాడుతూ జోయలుక్కాస్ ప్రతినిధులు మాట్లాడుతూ, తల్లి ప్రేమకు ప్రపంచంలో ఏదీ సాటిరాదని పేర్కొన్నారు. వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లు, గిఫ్ట్ వోచర్లు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం మేనేజ్‌మెంట్ సిబ్బంది, వినియోగదారులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన ధర్పల్లి ఎన్టీఆర్ కాలనీ ముస్లిం కమిటీ కార్యవర్గం




**నిజామాబాద్ రూలర్( ప్రజా జ్యోతి)**మే 10 నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధిలోని ధర్పల్లి మండలం ఎన్టీఆర్ కాలనీ ముస్లిం కమిటీ నూతనంగా కార్యవర్గాన్ని ఇటీవల ఎన్నుకున్న నేపథ్యంలో ఆదివారం సాయంత్రం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డిని కలిశారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్మూర్ బాల్ రాజు నేతృత్వంలో నూతన కార్యవర్గం సభ్యులు ఎమ్మెల్యేను క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. అనంతరం పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు శ్రీనివాస్, ఎన్టీఆర్ కాలనీ మూషిక సంఘం కమిటీ అధ్యక్షులు జమీల్,ఉపాధ్యక్షులు ఖలీల్, కోశాధికారి ముజీద్, కార్యవర్గ సభ్యులు రజాక్,సాధక్, షారుఖ్, వాజీద్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధి



**నిజాంబాద్ రూలర్( ప్రజా జ్యోతి)** 107 లక్షల ఎల్.ఓ.సి లెటర్ ను అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజమాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు. నిజామాబాద్ మండలం శాస్త్రీనగర్ కు చెందిన రహీమా లి అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.7లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో లిరూ.7 లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులలకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు కాగ్రెస్ పార్టీ నాయకులు,ఎమ్మెల్యే కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆరో తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ బోధన్ గవర్నమెంట్ హైస్కూల్లో నిర్వహిస్తున్నారు.

**ప్రజా జ్యోతి బోధన్. మే 10..**నిజామాబాద్ జిల్లాబోధన్ మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాల లో చదువుతున్నటువంటి ఆరవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు సమ్మర్ క్యాంప్ గవర్నమెంట్ హైస్కూల్ జేసీ బోధన్ నందు నిర్వహించబడుతుందని శ్రీ పి బాల చంద్రం +ఎవీ +నూ జీజ దీూణనాచీ గారు తెలియజేయడం జరిగినది ఇందులో మ్యూజిక్ డ్యాన్స్ డ్రాయింగ్ యోగా లేదా కరాటే నేర్పించడం జరుగుతుందని అలాగే ప్రతి ఈవెంట్ ఒక గంట సేపు ఉంటుందని ఇది ఈనెల 11వ తారీకు నుండి 25 తారీకు వరకు ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఉంటుందని తెలియజేశారు. అలాగే విద్యార్థులకు స్నాక్స్ అందజేస్తారని తెలియజేశారు. ఇట్టి అవకాశాన్ని బోధన్ మండలంలోని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఇట్టి సమ్మర్ క్యాంప్ లో పాల్గొనే విద్యార్థులు రేపటినుండి గవర్నమెంట్ హై స్కూల్ జీజ దీశీసష్ట్రుఅ లో తమ వివరాలను ఉదయం 8 గంటల నుండి నమోదు చేసుకోవాలని, ప్రధానోపాధ్యాయులు హై స్కూల్ జేసీ బోధన్ గారు మరియు మండల విద్యాధికారి నాగయ్య గారు తెలియజేశారు.ం

# విద్యా వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు సమ్మర్ క్యాంప్.




**( ప్రజా జ్యోతి,నందిపేట్ )** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా సోమవారం నుంచి సమ్మర్ క్యాంప్ ప్రారంభం కానుందని నందిపేట్ ఎంఈవో అవధూత్ గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు. ూమీూ=× మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నందిపేట్‌లో మే 11 నుంచి 25 వరకు ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు క్యాంప్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల 6వ నుంచి 9వ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించే ఈ శిక్షణ శిబిరంలో విద్యార్థుల ప్రతిభాభివృద్ధికి ఉపయోగపడే పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు


# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం.

ఫోటో: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం.



**నవీపేట్: (ప్రజా జ్యోతి)** బినోల సొసైటీ పరిధిలోని శాఖాపూర్ గ్రామంలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని బినోల సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు ఆధ్వర్యంలో ఆదివారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా సొసైటీ చైర్మన్ మగ్గరి హన్మండ్లు మాట్లాడుతూ రైతులు తాము పండించిన మక్కలను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ద్వారా క్వింటాల్ కు 2400/ రూపాయలను, పొందగలరు,అలాగే రైతులు తమ మక్కల యొక్క తేమశాతం14% మించకూడదని అలాగే ఎకరాకు 26 కింటల్లా50 కిలోలు మాత్రమే ప్రభుత్వం కోనుగోలు చేస్తుందన్నారు ,రైతులు ఇది గమనించాలని అన్నారు. బినోల సొసైటీ పరిధిలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంజూరు చేయించిన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి సొసైటీ తరఫున మరియు రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో చైర్మన్ మగ్గరి హన్మండ్లు, లింగాపూర్ సర్పంచ్ దూడల శ్యామల బాల్ రాజ్ గౌడ్, మరియు లింగాపూర్ డైరెక్టర్ బాలుచందర్ గౌడ్,ఉప సర్పంచ్ ఓడ్డేన్న,మరియ సీఈఓ రమేష్,మేహన్ ,మోగులయ్య ,పోతన్న,దేవన్న,రాజేశ్వర్ ,దర్మన్న,సాయిలు రైతులు పాల్గొనడం జరిగింది

# రావుట్ల గ్రామంలో హిజ్రాల రాకపై నిషేధం - గ్రామ అభివృద్ధి కమిటీ (ఎణజ) ఏకగ్రీవ తీర్మానం.




**సిరికొండ( ప్రజా జ్యోతి ),** మే 10:నిజామాబాద్ జిల్లా, సిరికొండ మండలం, రావుట్ల గ్రామంలోకి హిజ్రాల రాకను నిషేధిస్తూ గ్రామ అభివృద్ధి కమిటీ (ఎణజ) ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకుంది. గ్రామంలో పెళ్లిళ్లు, గృహప్రవేశాలు మరియు ఇతర శుభకార్యాల సమయంలో హిజ్రాలు వచ్చి వేల రూపాయల డబ్బులు డిమాండ్ చేస్తూ గ్రామస్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామస్థుల నుండి వచ్చిన ఫిర్యాదులు మరియు వారి అంగీకారం మేరకు, ఈ ఆగడాలను శాశ్వతంగా అరికట్టేందుకు గ్రామ అభివృద్ధి కమిటీ ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై హిజ్రాలను గ్రామంలోకి రానివ్వకూడదని కమిటీ సభ్యులు తీర్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు, సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు..

# వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ మహోత్సవ వేడుకలు..



**రుద్రూర్, మే 10 (ప్రజా జ్యోతి) :** రుద్రూర్ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ రేణుక ఎల్లమ్మ మహోత్సవ వేడుకలను ఐదు రోజుల పాటు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలతో, భాజా భజంత్రీలతో మహిళలు బోనాలు ఎత్తుకొని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సాయన్న పాల్గొని బోనమెత్తారు. గౌడ సంఘం సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాచర్ వచ్చిన ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

**సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం**
**ధాన్యం కొనుగోలు చేయాలని రైతులు, బీఆర్ఎస్ నాయకుల రోడ్డుపై బైఠాయించి ధర్నా**



**రుద్రంగి :** అకాల వర్షాలు పడుతున్న నేపథ్యంలో మ్యాచర్ వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని సెస్ డైరెక్టర్ ఆఫ్ గంగారం అన్నారు. రుద్రంగి మండల కేంద్రంలో ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని అకాల వర్షాల నేపథ్యంలో తడిచిన ధాన్యాన్ని రోడ్డుపై ఉంచి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతులు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం ఆదివారం కోరుట్ల వేములవాడ ప్రధాన రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తీసుకువచ్చి దాదాపు నెల రోజులు అవుతుందని మ్యాచర్ వచ్చిన ఇప్పటివరకు తూకం వేయడం లేదని ఆరోపించారు. అకాల వర్షాల నేపథ్యంలో తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనాలని డిమాండ్ చేశారు. కలెక్టర్ రావాలంటూ నినదించారు. ధాన్యం ఎప్పుడు కొంటారో హామీ ఇవ్వాలని తహసీల్దార్ పుష్పలత, ఏస్ఐ మోతిరామ్, డీఎస్ఓ బుచ్చిబాబు, డీఎంసీఎస్ నరసింహను కోరారు. రుద్రంగి మీదుగా వెళ్తున్నా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు పడుతున్న కష్టాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి పోవాలి కేసీఆర్ రావాలి అంటూ ధర్నా నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం లో రైతుల ధాన్యం త్వరిగతిన కొనుగోలు చేశామని అన్నారు. వ్యవసాయానికి అండగా కేసీఆర్ ప్రభుత్వం గతంలో పని చేసిందని ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయాన్ని దండగా చేసిందని ఎద్దేవా చేశారు. లారీల కొరత ఉందని సాకులు చెబుతూ మ్యాచర్ వచ్చిన వడ్లను తూకం వేయడంలో కూడా జాప్యం చేస్తున్నారని రైతులు ఆరోపించారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్దనే ధాన్యం కొనుగోలు చేస్తున్నారని సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు చేయడం లేదని ఇప్పటివరకు కేవలం 4వేల క్వింటళ్ల ధాన్యం మాత్రమే కొన్నారని ఇంకా 30 వేల క్వింటాళ్ల ధాన్యం అలాగే ఉందని మళ్లీ పంటలు వేసే సమయం వచ్చిన ధాన్యం కొనడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఉప్పులూటి గణేష్ చెప్పాలని దేగావాత్ తిరుపతి, దయ్యాల కమలాకర్, మంచే రాజేశం, కంటె రెడ్డి, నాగులపల్లి రవి అల్లూరి గంగారెడ్డి, బోయిన చంద్రయ్య, కాదాస్ లక్ష్మణ్ కొడగంటి శ్యామ్, గంతే ప్రశాంత్, దయ్యాల నారాయణ, ఆకుల గంగాధర్ లావుడియా మోహన్, దయ్యాల పెద్దలు, ఇర్ణం రాజేశం, తర్రే గంగారెడ్డి, గడ్డం మహేందర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 30 పడకల దవాఖానకు మోక్షమెన్నడో?

**హాలియాలో రూ.3.5 కోట్లతో నిర్మాణం పూర్తి**
**వైద్యసేవలు అందక పేదరోగులు ఇక్కట్లు**
**ప్రారంభోత్సవానికి సమయం ఇవ్వని స్థానిక ఎమ్మెల్యే**



**హాలియా :** నాగార్జున సాగర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ దవాఖానల్లో వైద్య సేవల పరిస్థితి దయనీయంగా ఉంది. హాలియాలో పేరుకే 24 గంటల దవాఖాన ఉన్నది. ఇక్కడ ఒక్కరే డాక్టర్. ఆయన మొదటి షిఫ్ట్‌లో పనిచేస్తారు. రెండు, మూడు షిఫ్ట్‌లలో పనిచేసేందుకు వైద్యులు లేరు. సాయంత్రమైతే డాక్టర్ అందుబాటులో ఉండరు. అలాగే దవాఖానలో సగం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అయినప్పటికీ పట్టించుకునే వారే లేరు.

**పేద రోగులకు వైద్యం అందని ద్రాక్షే..**

హాలియాలో 30 పడకల దవాఖాన నిర్మాణం పూర్తి చేసిన కాంట్రాక్టర్ బిల్డింగ్ ప్రారంభోత్సవానికి సిద్ధం చేసి రెండు నెలలు దాటినా ప్రారంభించేందుకు స్థానిక ప్రజాప్రతినిధులకు సమయం దొరకడం లేదు.

**3.5 కోట్ల విడుదల చేసిన కేసీఆర్..**

హాలియా చుట్టుపక్క ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ హాలియాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల దవాఖానగా అప్‌గ్రేడ్ చేశారు. ఇందుకు కావాల్సిన రూ. 3.5 కోట్లు కూడా విడుదల చేశారు. అలాగే పోస్టుమార్టం గదిని కూడా మంజూరు చేశారు. కాంట్రాక్టర్ దవాఖాన నిర్మాణం పూర్తి చేసి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు స్వాధీనం చేసుకోవాల్సిందిగా కొరుతున్నా ఎమ్మెల్యే ప్రారంభించనిదే తాము చేసుకోలేమంటూ వెనకడుగు వేస్తున్నారు.

**పేరుకే 24గంటల దవాఖాన..**

ప్రస్తుతం హాలియాలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పేరుకే 24 గంటల దవాఖాన. కానీ వైద్య సేవలు మాత్రం పగటి పూటకే పరిమితం. దవాఖానలో ఒక్క స్టాఫ్ నర్సు పోస్టు, పార్మాసిస్టు పోస్టు , ఒక సూపర్‌వైజర్ పోస్టు ఖాళీగా ఉంది. మండలంలో మొత్తం 12 సబ్ సెంటర్లు ఉన్నాయి. ప్రతి సెంటర్‌కు ముగ్గురు ఏఎన్ఎంలతో కలిపి మొత్తం 36 మంది ఏఎన్ఎంలు ఉండాలి. కానీ కేవలం 13 మందే ఉన్నారు. 8 మంది హెల్త్ అసిస్టెంట్లకు గాను నలుగురే ఉన్నారు. 2014లో రాష్ట్రంలో అధికారంలోనికి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజలు, గిరిజనులు, పర్యాటకుల వైద్య సేవలను దృష్టిలో పెట్టుకొని రూ. 18 కోట్లతో కమలానెహ్రూ దవాఖానను ఆధునీకరించారు. మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ కృషితో డయాలసిస్ సెంటర్ మంజూరు చేశారు.

# జలం లేని భూపాలపల్లి జిల్లా ఆస్పత్రి



**జయశంకర్ భూపాలపల్లి :** సమైక్య పాలన సంకెళ్లు తెంచుకుని ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రంలో నాటి సీఎం గా కేసీఆర్ వైద్యం, విద్య, నీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు. కేసీఆర్ సీఎంగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం భూపాలపల్లిలోని కేటీపీపీలో ఏర్పాటు చేసిన సభలో 100 పడకల ఆస్పత్రిని మంజూరు చేశారు. పక్కనే ఉన్న మహారాష్ట్ర ప్రజలకు సైతం సేవలందించేలా నిర్మాణం చేశారు. జిల్లా కేంద్రంలో దవాఖానతో పాటు టీ డయాగ్నొస్టిక్స్‌ను సైతం అందుబాటులోకి తీసుకురాగా ప్రైవేట్ హాస్పిటల్స్‌కు దీటుగా వైద్య సేవలందాయి.తెలంగాణ వార్తలు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనలో మళ్లీ సీన్ రివర్స్ అయింది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడింది. కనీసం ఆస్పత్రిలో తాగునీరు దొరకని పరిస్థితి దాపురించింది. మరుగుదొడ్ల కోసం మున్సిపాలిటీ వాటర్ ట్యాంకర్ల ద్వారా నిత్యం నీరు సరఫరా అవుతున్నదంటే పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో అవగతమవుతుంది. వేసవి సమీపిస్తే తాగునీటి ఎద్దడి ప్రారంభమవుతుందని తెలిసినా అధికార యంత్రాంగం, ప్రభుత్వం ఎలాంటి యాక్షన్ ప్లాన్ రూపొందించలేదు. ఇంత పెద్ద ఆస్పత్రిలో నీళ్లు దొరకక రోగులు, అటెండెంట్లు తీవ్ర ఇబ్బందులు పడుతూ ప్రభుత్వ పనితీరును ఎండగడుతున్నారు.

**ముందుచూపు లేని సర్కారు**

భూపాలపల్లిలోని మంజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా ప్రధాన వైద్యశాలలో కేసీఆర్ ముందు చూపుతో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయి. నిత్యం సుమారు 700 వరకు ఓపీ నమోదవుతున్నది. నెలకు సుమారు 100 నుంచి 150 డెలివరీలు, ఇతర జనరల్ సర్జరీలు జరుగుతున్నాయి. ఇంత పెద్ద ఆస్పత్రిని నీటి సమస్య పట్టి పీడిస్తున్నది. దవాఖానకు వచ్చే ఔట్ పేషెంట్లు, అడ్మిట్ అయిన వారు, అటెండెంట్లు గొంతు తడుపుకోవడానికి నీళ్ల బాటిల్‌లు కొనుక్కోవాల్సిందే. హాస్పిటల్‌లో ఎక్కడ చూసినా వాటర్ బాటిల్‌లే దర్శనమిస్తాయి. గతంలో ఇక్కడ అన్నదానం చేసిన స్వచ్ఛంద సంస్థలు నీటి సమస్యతో నిలిపివేశాయి. ఇదిలా ఉండగా ఆస్పత్రిలో ఏ మరుగుదొడ్డి చూసినా నీళ్లు లేక కంపుకొడుతున్నాయి. మున్సిపల్ వాటర్ ట్యాంకర్లతో నీళ్లు తెప్పించి తాత్కాలికంగా శుభ్రం చేయించినా ఫలితం లేదు. మరుగుదొడ్లకు వెళ్లలేకపోతున్నట్లు రోగులు వాపోతున్నారు. పేషెంట్లు సైతం బహిర్భూమికి వాటర్ బాటిల్‌లు పట్టుకుని బయటకు వెళ్లాల్సిన పరిస్థితి వస్తుందంటే ప్రజా పాలన ఎలా ఉందో అవగతమవుతుంది. వేసవి వస్తే నీటికి ఇబ్బంది ఉంటుందని తెలిసీ అధికారులు, ప్రజాప్రతినిధులు అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడంలో విఫలమయ్యారని, హాస్పిటల్ ఆవరణలో అమృత్ 2.0 పథకం కింద నిర్మిస్తున్న ట్యాంకును ముందు చూపుతో త్వరితగతిన పూర్తి చేయిస్తే ఈ పరిస్థితి వచ్చేది కాదని పలువురు వైద్యులు చెబుతున్నారు.

## నర్సాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. ఇద్దరు మృతి

**నర్సాపూర్ :** మెదక్ జిల్లా నర్సాపూర్ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. ఆదివారం మధ్యాహ్నం ఆనంద్ గార్డెన్ సమీపంలో రెండు ద్విచక్రవాహనాలను ఆటో ఢీకొనగా ఇద్దరు యువకులు అక్కడికక్కడే మృతిచెందగా మరికొందరు తీవ్రంగా గాయపడ్డారు. నర్సాపూర్ సమీపంలోని ఫంక్షన్ హాల్ లో ఫంక్షన్‌కు హాజరయ్యే క్రమంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కౌడిపల్లి మండలం వెంకటరావుపేట గ్రామానికి చెందిన దిలీప్, మనోహర్ అనే ఇద్దరు యువకులు మృతి చెందారు. శుభకార్యానికి వెళుతుండగా ఈ దుర్ఘటన జరగడం పట్ల కుటుంబ సభ్యులు తీవ్ర శోకసముద్రంలో మునిగిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను





పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు.

## బండి భగీరథ్‌పై పోక్సో కేసు పెట్టలేదు.. బాల్క సుమన్ కీలక వ్యాఖ్యలు



కేంద్ర మంత్రి బండి సంజయ్ కొడుకు భగీరథ్‌పై పోక్సోకేసు నమోదు చేయలేదని చెన్నూరు మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ తెలిపారు. బాధిత మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కేసుపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదని నిలదీశారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల విషయంలో రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఇవాళ బాల్క సుమన్ హాజరయ్యారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనపై విమర్శలు గుప్పించారు. చెన్నూరు నియోజకవర్గంలో వడ్లుకొనే పరిస్థితి లేదని బాల్క సుమన్ అన్నారు. మంత్రి వివేక్‌కు కలెక్టర్ గుమాస్తా లాగా పనిచేస్తున్నారని విమర్శించారు. మంత్రి వివేక్ రైతులను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అకాల వర్షాల కారణంగా ప్రమాదవశాత్తూ లక్సెట్టిపేటలో నలుగురు రైతులు చనిపోతే ఎందుకు పరామర్శించలేదని మండిపడ్డారు.

## గీత కార్మికులకు సబ్సిడీతో జీవన ఆధారం కల్పించాలి : మాజీ మంత్రి జీవన్ రెడ్డి



**సారంగపూర్ :** ప్రమాదకరమైన వృత్తిలో ఉన్న గీత కార్మికులకు ప్రభుత్వం సబ్సిడీ సౌకర్యాలు ఇచ్చి జీవన ఆధారం కల్పించాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి కోరారు. జగిత్యాల జిల్లా సారంగపూర్ మండలం లచ్చక్క పేట గ్రామంలో రేణుక ఎల్లమ్మ తల్లి ప్రాణ ప్రతిష్ట, పట్నాల మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఎల్లమ్మ తల్లి ఆశీర్వచనాలు ,దీవెనలు గీత కార్మికుల పైన ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.అన్నింటి కన్నా ప్రమాదకరమైన వృత్తి గౌడ సోదరుల గీత వృత్తి అని,గీత కార్మికులకు ఈత వనానికి 50 శాతం సబ్సిడీ ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో బెల్ట్ షాపులతో గౌడ సోదరుల వృత్తికి ప్రమాదం ఏర్పడిందని అన్నారు. ప్రభుత్వం బెల్ట్ షాపులను నిషేధిస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా బెల్ట్ షాపులను ఎత్తివేయాలని కోరారు.

## దళిత యువకుని దారుణ హత్య.. గాడిదల గండి సమీపంలో కుళ్లిన మృతదేహం లభ్యం



**మంథని :** రామగిరి మండలం సింగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన జూల వంశీ అనే దళిత యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. మంథని మండలం గాడిదల గండి సమీపంలో కుళ్ళిన స్థితిలో ఆయన మృతదేహం ఆదివారం ఉదయం లభ్యమైంది. ఏప్రిల్ 30న వంశీ కనబడకుండా పోవడంతో మూడు నాలుగు రోజుల తర్వాత అతని కుటుంబ సభ్యులు గోదావరిఖని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. మృతుడి కాల్ డేటా ఆధారంగా హైదరాబాద్ కు సంబంధించిన ఒక యువతి ని కలవడానికి వెళ్ళినట్లు గుర్తించిన పోలీసులు ఆ యువతిని అతని భర్తను తీసుకొచ్చి విచారణ చేయడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చినట్లు సమాచారం.

**లవ్ ఎఫైరే హత్యకు కారణమా?**

సింగిరెడ్డిపల్లికి చెందిన వంశీ అదే గ్రామానికి చెందిన ఒక యువతి తో ప్రేమ వ్యవహారం నడిపాడు. తర్వాత క్రమంలో ఆమె వేరొకరిని ప్రేమ వివాహం చేసుకోవడంతో ఇద్దరి మధ్య బ్రేకప్ అయినట్లు తెలిసింది. కాగా ఇటీవల గ్రామ దేవతల కొలుపు సందర్భంగా తిరిగి గ్రామానికి వచ్చిన యువతితో మళ్లీ అతను చనువుగా వ్యవహరించడంతో ఇద్దరి మధ్య ఫోన్ సంభాషణలు మొదలయ్యాయి. ఇది తెలిసిన ఆ యువతి భర్త చాకచక్యంగా ఆ యువతి తోటే అతన్ని ఏప్రిల్ 30న హైదరాబాద్కు పిలిపించి హత్య చేసి అతని శవాన్ని మంథని సమీపంలోని గాడిదల గండిలో వేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకోవడంతో వంశీ మృతదేహం కుళ్ళిన స్థితిలో లభ్యమైనట్లు సమాచారం. హత్య జరిగి సుమారు పది రోజులు కావడంతో అతని మృతదేహం పూర్తిగా కుళ్లిన స్థితిలో లభ్యమైంది.

## సెల్‌ఫోన్ చూడొద్దన్నందుకు ఇంటర్ విద్యార్థి ఆత్మహత్య



**హైదరాబాద్ :** సెల్‌ఫోన్‌ను తరచూ చూడొద్దన్నందుకు ఓ విద్యార్థి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ విషాదకర సంఘన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేటలో చోటు చేసుకుంది. ఎస్ఐ అఖిల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అశ్వరావుపేటకు చెందిన సంకుల పవన్ కుమార్ హైదరాబాద్‌లోని ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతున్నాడు. వేసవి సెలవులకు ఇంటికి వచ్చిన పవన్ అదే పనిగా సెల్ చూడొద్దని ఈనెల 7న తండ్రి రాజు మందలించడంతో మనస్థాపం చెందిన పవన్ గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ పవన్ మృతి చెందాడు. తండ్రి రాజు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# బిజినెస్

## సీబీ 1000 హార్నెట్ ఎస్పీ బైకుల రీకాల్



**న్యూఢిల్లీ :** హోండా మోటర్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియాకు చెందిన సీబీ 1000 హార్నెట్ ఎస్పీ మోటర్‌సైకిళ్లను రీకాల్ చేస్తున్నట్టు ప్రకటించింది. చమురు పైపునకు సంబంధించి రెండు రకాల టెక్నికల్ సమస్యలు తలెత్తడంతో ఈ నిర్ణయం తీసుకున్నది. సెప్టెంబర్ 30, 2024 నుంచి ఆగస్టు 22, 2025లోపు తయారైన ఈ మోటర్‌సైకిళ్లలో రెండు సాంకేతిక సమస్యలు గుర్తించినట్టు, దీంట్లో ఇంధన సరఫరా గొట్టం అమరికకు సంబంధించనదని, నిర్దిష్ఠ పరిస్థితుల్లో ఆ పైపు సరిగ్గా బిగించబడి ఉండేలా నిర్థారించుకోవడానికి తనిఖీ అవసరమని గుర్తించి వెంటనే ఈ బైకులను వెనక్కి పిలిపించినట్టు తెలిపింది.

## సింగరేణి భవిష్యత్తుకు 9 కొత్త గనులు

**ఈ ఏడాది మూడు, వచ్చే ఏడాది రెండు గనుల ప్రారంభం**

**సమీక్షించిన సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాశ్ జ్యోతి**

**హైదరాబాద్ :** బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామి సంస్థల్లో ఒకటైన సింగరేణి ఉజ్వల భవిష్యత్తు కోసం మరో 9 గనులను ప్రారంభించనుంది. ఈ ఏడాది మూడు, వచ్చే ఏడాది రెండు కొత్త గనులతోపాటు పాత గనుల సామర్థ్యాన్ని భారీగా పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ తొమ్మిది కొత్త ప్రాజెక్ట్‌లు చేపట్టేందుకు సంస్థ కేంద్ర బొగ్గు, అటవీ, పర్యావరణ శాఖల అనుమతికి ప్రతిపాదనలు సమర్పించింది.తెలంగాణ వార్తలు ఇప్పటికే కొత్తగూడెంలో వీకే కోల్‌మైన్ అనుమతులు లభించాయి. ఈ గని మట్టి తొలగింపు పనులు నడుస్తుండగా, త్వరలోనే బొగ్గు వెలికితీతను ప్రారంభించనున్నారు. కొత్త బొగ్గు గనులపై సింగరేణి సీఎండీ బుద్ధ ప్రకాశ్ జ్యోతి సమీక్షను నిర్వహించారు. కొత్త ప్రాజెక్ట్‌లు అందుబాటులోకి వస్తే 20 ఏండ్ల పాటు బొగ్గు ఉత్పత్తి జరగనుందన్నారు. 2027-28 ఆర్థిక సంవత్సరంలో సింగరేణిలో నాలుగు గనులు మూతపడుతుండగా, దీంతో 12.51 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోనున్నది. దీంతో కొత్తగా ప్రారంభించే గనుల ద్వారా ఈ లోటును భర్తీచేసుకునే అవకాశమేర్పడనుంది. గనుల ప్రారంభానికి, అనుమతులు పొందేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# హీట్ బీటర్స్.. కూల్‌గా ఉంచే బెస్ట్ గాడ్జెట్స్!



వేసవిలో ఎండ ఎంత పెరిగినా, మిమ్మల్ని మాత్రం కూల్‌గా ఉంచే బెస్ట్ హెల్పర్స్ ఈ చిన్న గాడ్జెట్స్! ఇవి వేసవి కాలంలో చాలా ఉపయోగపడతాయి. ధర కూడా కొంత తక్కువగానే ఉండటం గమనార్హం. వీటి గురించి మరిన్ని వివరాలు ఇక్కడ..

**చల్లని టచ్‌తో గ్లోయింగ్ స్కిన్!**

వేసవిలో కూడా మీ ఫేస్ ఎప్పుడూ ఫ్రెష్‌గా, గ్లోయింగ్‌గా కనిపించాలని అనుకుంటున్నారా? అయితే ఈ చిన్న ఐస్ రోలర్ బ్యూటీ టూల్ మీ డైలీ స్కిన్ కేర్‌లో ఒక సూపర్ హెల్పర్ అవుతుంది. దీనిని ఫ్రిజ్‌లో కొద్దిసేపు పెట్టి, తర్వాత ముఖంపై నెమ్మదిగా రోల్ చేస్తే చల్లని థెరపీ లభిస్తుంది. ఇది ముఖానికి రిఫ్రెషింగ్ ఫీలింగ్ ఇచ్చి, పఫీనెస్ తగ్గించడంలో, స్కిన్ మరింత ఫ్రెష్‌గా కనిపించడంలో సహాయపడుతుంది. సిలికాన్‌తో తయారైన ఈ రోలర్ మళ్లీ మళ్లీ వాడుకునేలా డ్యూరబుల్‌గా డిజైన్ చేశారు. నీళ్లు లేదా గ్రీన్ టీ, రోజ్ వాటర్ లాంటి వాటితో ఫ్రీజ్ చేసి మీకు నచ్చిన విధంగా ఉపయోగించుకోవచ్చు. ధర కేవలం రూ. 140 మాత్రమే!

**మెడలోనే రక్షణ కవచం!**

బయట అడుగు పెడితే చాలు... దుమ్ము, ధూళి, పొగతో ఊపిరి పీల్చుకోవడం ఇబ్బందిగా ఉందా? అయితే వేరబుల్ పోర్టబుల్ ఎయిర్ ప్యూరిఫైయర్ మీ దగ్గర ఉండాల్సిందే! ఇది మీ మెడలో ఉంటే చాలు, మీరు ఎక్కడికి వెళ్లినా చల్లని, స్వచ్ఛమైన గాలి మీ వెంటే ఉంటుంది! గాలిలోని అత్యంత సూక్ష్మమైన కాలుష్య కణాలను, పొగను సెకన్లలో తొలగించి, ఇది గాలిని 99 శాతం స్వచ్ఛంగా మారుస్తుంది. పైగా ఫిల్టర్ మార్చాల్సిన అవసరం లేకుండా సులభంగా వాడుకునేలా డిజైన్ చేశారు. ట్రావెల్‌లో, ఆఫీస్‌లో లేదా బయట ఎక్కువసేపు ఉండాల్సిన వారికి ఇది ఒక స్మార్ట్ సపోర్ట్. ధర కేవలం రూ. 3,200.

**కూల్‌గా గేమ్ ఆడండి!**

వీడియో గేమ్స్ ఆడేటప్పుడు లేదా వీడియోలు ఎక్కువసేపు చూస్తుంటే ఫోన్ వేడెక్కి స్లో అవుతుందా? అయితే ఈ చిన్న 'ఫోన్ కూలర్' మీకు ఒక సూపర్ సొల్యూషన్. ఈ కూలర్‌ను ఫోన్‌కు జత చేస్తే చాలు, వేడి త్వరగా తగ్గించి ఫోన్‌ను కూల్‌గా ఉంచుతుంది. రెండు పవర్ మోడ్స్ ఉండటంతో అవసరానికి తగ్గట్టు కూలింగ్ లెవల్‌ను ఎంచుకోవచ్చు. గేమింగ్, వీడియో స్ట్రీమింగ్ లేదా లాంగ్ కాల్స్ సమయంలో ఇది మంచి సపోర్ట్‌గా ఉంటుంది. చిన్న సైజ్‌లో ఉండటం వల్ల ఫోన్ పట్టుకున్నప్పుడు ఏ అసౌకర్యం కలగదు. పైగా ఎక్కువ శబ్దం చేయకుండా నిశ్శబ్దంగా పనిచేస్తుంది. ధర కేవలం రూ. 1,100.

# సెమాగ్లుటైడ్ ధరలు తగ్గాయ్

**హైదరాబాద్:** ప్రపంచవ్యాప్తంగా మధుమేహం, ఊబకాయం చికిత్సలో సంచలనం సృష్టిస్తున్న సెమాగ్లుటైడ్ మందుల మార్కెట్‌లో అనూహ్య మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఒకప్పుడు చుక్కలనంటిన ఈ మందు తయారీకి వాడే యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రేడియెంట్ (ఏపీఐ) ధరలు ఇప్పుడు అమాంతం నేల చూపులు చూస్తున్నాయి. గత ఏడాది కాలంలో ఈ ధరలు 80 శాతం మేర పడిపోవడం విశేషం. ముఖ్యంగా భారత మార్కెట్‌లో సెమాగ్లుటైడ్ పేటెంట్ గడువు మార్చిలో ముగియడంతో, దేశీయ ఫార్మా దిగ్గజాలు రంగంలోకి దిగడం ఈ ధరల పతనానికి ప్రధాన కారణంగా నిలుస్తోంది. ఈ పరిణామం భారతీయ జెనరిక్ కంపెనీలకు వరంగా మారింది. సామాన్య వ్యాధిగ్రస్తులకు బరువు తగ్గే మందులు అతి తక్కువ ధరకే అందుబాటులోకి రానున్నాయి. గతంలో సెమాగ్లుటైడ్ ఏపీఐ సరఫరా డానిష్ ఫార్మా దిగ్గజం నోవో నార్డిస్క్ వంటి కొన్ని కంపెనీల చేతుల్లోనే ఉండేది. దీంతో మార్కెట్లో ఒక గ్రాము సెమాగ్లుటైడ్ ఏపీఐ ధర ఏకంగా 900 డాలర్ల (రూ.83,000) వరకూ పలికేది. కానీ, ప్రస్తుతం ఈ ధరలు అమాంతం 160 డాలర్ల (రూ.14,500)కు పడిపోయాయి.

**దేశీయ కంపెనీల కన్ను..**

భారత్‌లో సుమారు 10 కోట్లకు పైగా మధుమేహ వ్యాధిగ్రస్తులు, 13.5 కోట్లకు పైగా ప్రజలకు ముందస్తు మధుమేహం ఉన్నట్లు అంచనా. 25 కోట్ల మంది ఊబకాయంతో బాధపడుతున్నారు. దీంతో ఈ మందులకు దేశీయంగా భారీ గిరాకీ ఉంటుందని దేశీయ కంపెనీలు భావిస్తున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 2030 నాటికి బరువు తగ్గించే మందుల మార్కెట్ రూ.94,000 కోట్లకు (100 బిలియన్ డాలర్లు) చేరుకుంటుందని గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేసింది. ఇందులో భారత మార్కెట్ విలువ రూ.9,300 కోట్లుగా ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు భారత్‌లోని దాదాపు 50కి పైగా కంపెనీలు సెమాగ్లుటైడ్ జనరిక్ ఔషధాన్ని విడుదల చేశాయి.



**తక్కువ ధరకే..**

ప్రపంచ ఫార్మా రాజధానిగా పిలిచే హైదరాబాద్ ఈ మార్కెట్‌ను శాసించే దిశగా అడుగులు వేస్తోంది. డాక్టర్ రెడ్డీస్, నాట్కో, హెటిరో, ఎంఎస్ఎన్ ఫార్మాలు సెమాగ్లుటైడ్ జనరిక్ ఔషధాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చాయి. సన్‌ఫార్మా, జైడస్ లైఫ్ సైన్సెస్, గ్లెన్‌మార్క్, లుపిన్, ఎరిస్ లైఫ్ సైన్సెస్ వంటి సంస్థలూ పోటీపడుతున్నాయి. ఏడాది క్రితం వరకూ నోవో నార్డిస్క్ ఉత్పత్తులైన వెగోవీ ఖర్చు నెలకు రూ.16,400, ఓజెంపిక్ ఖర్చు నెలకు రూ.11,000 వరకూ ఉండేవి. పేటెంట్ ముగిసిన తర్వాత దేశీయ సంస్థలు జనరిక్ వెర్షన్ల ధర నెలకు రూ.1,290 నుంచి రూ.4,200 వరకూ అందిస్తున్నాయి. మరోవైపు ఈ విభాగంలో తన గుత్తాధిపత్యం కాపాడుకునేందుకు నోవో నార్డిస్క్ సైతం తన మందుల ధరలను దాదాపు 48 శాతం మేర తగ్గించింది.

**నోటి మాత్రల రూపంలోనూ..**

ప్రస్తుతం ప్రీ-ఫిల్డ్ డిస్పోజబుల్ పెన్ రూపంలో వస్తున్న ఈ ఔషధాలు.. రానున్న కొన్ని రోజుల్లో మాత్రల రూపంలోనూ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే ఈ విషయంలో డాక్టర్ రెడ్డీస్‌కు గత నెలలోనే సీడీఎస్‌సీఈ అనుమతినిచ్చింది. వీటి ఉత్పత్తి ఎప్పటి నుంచి అనే విషయంలో ప్రస్తుతం స్పష్టత లేదు. మాత్రల రూపంలో అందుబాటులోకి వస్తే.. ఖర్చు మరింత తగ్గుతుందని అంచనా. అంతేకాకుండా, గ్రామీణ ప్రాంతాలకూ ఈ మందును సరఫరా చేయడం సులభం అవుతుంది. రాబోయే రెండేళ్లలో సెమాగ్లుటైడ్ మాత్రల మార్కెట్ 60 శాతానికి చేరుతుందని అంచనా. కొన్ని చైనా సంస్థలూ ఈ జీఎల్‌పీ-1 (గ్లూకగాన్-లైక్ పెప్టైడ్) ఔషధాల నోటి మాత్రల అభివృద్ధిని వేగవంతం చేశాయి. ఇవి అందుబాటులోకి వస్తే ధరల యుద్ధం మరింత పెరిగే అవకాశం ఉంది.

# చెపాక్‌లో ఉర్విల్ ఊచకోత..

## ఎనిమిదో ఓటమితో లక్నో ఔట్..!

# స్పోర్ట్స్

లీగ్ దశ ఆఖర్లో గొప్పగా ఆడుతున్న సొంతగడ్డపై చెన్నై సూపర్ కింగ్స్ భారీ లక్ష్యాన్ని ఉఫ్‌మనిపించింది. చెపాక్‌లో ఉర్విల్ పటేల్(65) రికార్డు అర్ధ శతకంతో మెరవగా.. లక్నో సూపర్ జెయింట్స్ (ాా+)పై సీఎస్కే 5 వికెట్లతో జయభేరి మోగించింది. 204 పరుగుల ఛేదనలో లక్నో బౌలర్ల భరతం పట్టిన ఉర్విల్.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(42)తో గెలుపు తోవలో నడిపాడు. కానీ.. మిడిల్ ఓవర్లలో షాదాబ్, దిగ్వేశ్ రథీల విజృంభణతో మ్యాచ్ లక్నోవైపు మళ్లింది. కానీ, డెత్ ఓవర్లలో ఇంప్యాక్ట్ సబ్ ప్రశాంత్ వీర్(18 నాటౌట్), శివం దూబే(15 నాటౌట్)లు కళ్లుచెదిరే సిక్సర్లతో లక్నో ఆశల్ని ఆడియాసలు చేశారు. పసుపు జెర్సీలతో నిండిపోయిన చెపాక్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ విజయ గర్జన చేసింది. బౌలర్లు ప్రత్యర్థికి భారీ స్కోర్ సమర్పించిన చోట.. కుర్రాడు ఉర్విల్ పటేల్(65 : 23 బంతుల్లో 2 ఫోర్లు, 8 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా విరుచుకుపడగా లక్నో బౌలర్లు బెంబేలెత్తిపోయారు. ఆఖర్లో ఉత్కంఠ నెలకొన్నప్పటికీ.. డెత్ ఓవర్లలో ఇంప్యాక్ట్ సబ్ ప్రశాంత్ వీర్(18 నాటౌట్), శివం దూబే(15 నాటౌట్)లు ఒత్తిడికి లోన్వకుండా చెన్నైకి 5 వికెట్ల విజయాన్ని కట్టబెట్టారు. ఆరో విక్టరీతో 12 పాయింట్లు సాధించిన చెన్నై.. టాప్-5లో నిలిచింది. 11 మ్యాచుల్లో ఎనిమిదింటా ఓడిన లక్నో ప్లే ఆఫ్స్ రేసు నుంచి వైదొలిగింది.

లక్నో నిర్దేశించిన భారీ ఛేదనను ఓపెనర్ శాంసన్(28)ను ధాటిగా ఆరంభించాడు. బౌండరీలో చెలరేగిన సంజూను దిగ్వేశ్ రథీ బౌల్డ్ చేసి తొలి వికెట్ అందించాడు. అవేశ్ ఖాన్‌ను వణికించిన ఉర్విల్ పటేల్(65) చివరి మూడు బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపగా 5 ఓవర్లకే చెన్నై స్కోర్ డెబ్భై దాటింది. ఆ తర్వాతి ఓవర్లో దిగ్వేష్‌ను వదలని ఉర్విల్.. మూడు సిక్సర్లు, ఒక ఫోర్‌తో స్టేడియాన్ని హోరెత్తించాడు. వరసగా రెండు ఓవర్లలో 25 చొప్పున రన్స్ రావడంతో పవర్ ప్లేలో సీఎస్కే వికెట్ నష్టానికి 97 పరుగులు చేసింది.

పవర్ ప్లే తర్వాత సింగిల్‌తో 13 బంతుల్లోనే ఉర్విల్ అర్ధ శతకంతో రికార్డు నెలకొల్పాడు. ఆదే ఊపులో.. ఆడిన అతడు.. కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్(42)తో చెన్నైని గెలుపు దిశగా నడిపాడు. షాదాబ్ ఓవర్లో అవేశ్ చేతికి చిక్కడంతో






ఉర్విల్ తుఫాన్ ఇన్నింగ్స్‌కు తెరపడింది. అప్పటికే సగం లక్ష్యం కరిగిపోవడంతో చెన్నైకి భారీ విజయం పక్కా అనిపించింది. కానీ, షాదాబ్ ఓవర్లో గైక్వాడ్ బౌల్డవ్వగా.. బ్రెవిస్(10)ను రథీ బౌల్డ్ చేశాడు. ఫామ్‌లో ఉన్న కార్తిక్ శర్మ(20)ను అవేశ్ పెవిలియన్ పంపడంతో ఇంప్యాక్ట్ సబ్‌గా ప్రశాంత్ వీర్(18 నాటౌట్) వచ్చాడు. 18 బంతుల్లో 30 రన్స్ అవసరమవ్వగా.. ప్రిన్స్ 9 రన్సే ఇవ్వడంతో ఉత్కంఠ మొదలైంది. రథీ, పూరన్ క్యాచ్ వదిలేయడంతో బతికిపోయిన ప్రశాంత్ రెండు సిక్సర్లతో మెరవగా.. మర్క్‌రమ్ వేసిన ఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లో శివం దూబే(15 నాటౌట్) తొలి రెండు బంతుల్ని స్టాండ్స్‌లోకి పంపాడు. దాంతో 5 వికెట్లతో గెలుపొందిన సీఎస్కే 12 పాయింట్లతో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది.

**రెచ్చిపోయిన ఇంగ్లిస్**

పంతొమ్మిదో సీజన్‌లో ప్లే ఆఫ్స్ రేసులో లేని లక్నో సూపర్ జెయింట్స్ భారీ స్కోర్ కొట్టింది. ఓపెనర్ జోష్ ఇంగ్లిస్(85) అర్ధ శతకంతో భారీ స్కోర్‌కు పునాది వేశాడు. కానీ, ఓవర్టన్(3-36), అన్షుల్ కంబోజ్(2-47)లు వికెట్ల వేటతో మిడిలార్డర్‌కు బ్రేకులు వేశారు. షాదాబ్ అహ్మద్(43 నాటౌట్), హిమ్మత్ సింగ్(17) డెత్ ఓవర్లలో ధనాధన్ ఆడి స్కోర్ రెండొందలు దాటించారు. ఒకదశలో 230 ప్లస్ కొట్టేలా కనిపించినా చివరకు వీరిద్దరి కృషి ఫలితంగా లక్నో 203కు పరిమితమైంది.

## ఐపీఎల్‌లో సంచలనం.. రికార్డు హాఫ్ సెంచరీ బాదిన అన్‌క్యాప్డ్ ప్లేయర్..!



ఐపీఎల్‌లో అన్‌క్యాప్డ్ ప్లేయర్ ఉర్విల్ పటేల్ చరిత్ర సృష్టించాడు. పంతొమ్మిదో సీజన్‌లో తొలిసారి బ్యాట్ ఝులిపించిన ఈ చెన్నై చిన్నోడు రికార్డు అర్ధ శతకంతో రికార్డు నెలకొల్పాడు. చెపాక్ స్టేడియంలో పూనకం వచ్చినట్టే ఆడిన ఉర్విల్.. ఏకంగా 13 బంతుల్లోనే యాభై రన్స్‌తో చెలరేగాడు. తద్వారా ఈ మెగా టోర్నీ చరిత్రలో అత్యంత వేగవంతమైన హాఫ్ సెంచరీతో యశస్వీ జైస్వాల్(ఖుంష్త్రుంజఱ జీుఅంఘుశ్రీ) రికార్డును సమం చేశాడీ హిట్టర్. చెపాక్ స్టేడియంలో సిక్సర్ల వర్షం కురిపించాడు ఉర్విల్ పటేల్. లక్నో సూపర్ జెయింట్స్ బౌలర్లను ఊచకోత కోసిన ఉర్విల్.. ఎదుర్కొన్న ఎనిమి ది బంతులను.. 1, 6, 6, 6, 6, 4, 6 గా మలిచి అర్ధ శతకానికి చేరువయ్యాడు. అవేశ్ ఖాన్, దిగ్వేజ్ రథీ బౌలింగ్‌ను తుత్తునియలు చేసిన ఉర్విల్.. షమీ, షాదాబ్‌ను ఉతికేస్తూ 13 బంతుల్లోనే హాఫ్ సెంచరీతో చరిత్ర లిఖించాడు.

కోల్‌కతా నైట్ రైడర్స్(ఖఖ=)పై 2023లో యశస్వీ జైస్వాల్ నెలకొల్పిన వేగవంతమైన ఫిఫ్టీ రికార్డును ఉర్విల్ సమం చేశాడు. కమిన్స్, కేఎల్ రాహుల్, రొమారియో షెపర్డ్ 14 బంతుల్లో అర్ధ శతకంతో ఆ తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నారు.

**ఐపీఎల్‌లో ఫాస్టెస్ట్ వీళ్లే..**

యశస్వీ జైస్వాల్ (రాజస్థాన్ రాయల్స్)- 13 బంతుల్లో -- కోల్‌కతాపై 2023లో.
ఉర్విల్ పటేల్ (చెన్నై సూపర్ కింగ్స్) -- 13 బంతుల్లో -- లక్నోపై 2026లో.
కేఎల్ రాహుల్(పంజాబ్ కింగ్స్) -- 14 బంతుల్లో -- ఢిల్లీ క్యాపిటల్స్‌పై 2018లో.
ప్యాట్ కమిన్స్(కోల్‌కతా నైట్ రైడర్స్) -- 14 బంతుల్లో ముంబై ఇండియన్స్‌పై 2022లో.
రొమారియో షెపర్డ్(ఆర్సీబీ)- 14 బంతుల్లో -- చెన్నై సూపర్ కింగ్స్‌పై 2025లో



# ప్రభాస్ స్పిరిట్ కొత్త షెడ్యూల్ రేపే షురూ కానుందా..?

గ్లోబల్ స్టార్ యాక్టర్ ప్రభాస్ అభిమానులను ఎంటర్‌టైన్ చేసేందుకు బ్యాక్ టు బ్యాక్ సినిమాలను ట్రాక్‌లో పెట్టాడని తెలిసిందే. వీటిలో ఒకటి మూవీ లవర్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ స్పిరిట్ యానిమల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా డైరెక్ట్ చేస్తున్నాడు. షూటింగ్ దశలో ఉన్న ఈ మూవీకి సంబంధించి ఏదో ఒక వార్త నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. తాజా రిపోర్ట్స్ ప్రకారం స్పిరిట్ కొత్త షెడ్యూల్ రేపు షురూ కానుందట. ప్రభాస్, వివేక్ ఒబెరాయ్ మధ్య వచ్చే హై ఆక్టేన్ ఫైట్ సీక్వెన్స్‌ను ఈ షెడ్యూల్‌లో షూట్ చేయనున్నారని ఇన్‌సైడ్ టాక్. అంతేకాదు సుమారు 2 నెలలపాటు సుదీర్ఘంగా ఈ షెడ్యూల్ కొనసాగనుందట. ఇందులో ప్రభాస్ తొలిసారి పోలీసాఫీసర్‌గా నటిస్తుండటంతో అభిమానుల్లో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి. హై ఓల్టేజీ కాప్ డ్రామా నేపథ్యంలో రాబోతున్న ఈ మూవీలో యానిమల్ ఫేం తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తోంది. సందీప్ రెడ్డి వంగా హోం బ్యానర్ భద్రకాళి పిక్చర్స్, టీ సిరీస్‌తో కలిసి సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి హర్షవర్ధన్ రాణే సంగీతం అందిస్తున్నాడు. స్పిరిట్‌లో బాలీవుడ్ యాక్టర్ వివేక్ ఒబెరాయ్ విలన్‌గా నటిస్తున్నాడు. ఇక పాపులర్ సౌత్ కొరియన్ యాక్టర్ (డాన్ లీ) మడాంగ్‌సియోక్ విలన్‌గా నటిస్తున్నాడని వార్తలు రాగా.. మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన వస్తే క్లారిటీ వచ్చే అవకాశముంది.

# హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్..

## హాట్ టాపిక్‌గా కృతిసనన్ కామెంట్స్



తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేని భామ కృతిసనన్. తెలుగులో చేసింది తక్కువ సినిమాలే అయినా టాలీవుడ్‌లో ఈ భామకున్న ఫ్యాన్ బేస్ ఎక్కువే అని చెప్పాలి. చాలా కాలంగా హిందీ సినిమాలకే పరిమితమైన ఈ ముద్దుగుమ్మ కాస్ట్ కటింగ్ కారణంగా హీరోయిన్లు ఎలా ప్రభావితం అవుతున్నారో చెప్పుకొచ్చింది కృతిసనన్. బడ్జెట్ నియంత్రణలో భాగంగా నిర్మాతలు మొదట హీరోయిన్ల పారితోషికం తగ్గించడంపైనే ఫోకస్ పెడుతున్నారని తాజాగా ఓ చర్చ నెట్టింట కొనసా గుతుంది. ఈ విషయమై కృతిసనన్ మాట్లాడుతూ.. మధ్య శ్రేణి (మిడ్ రేంజ్ హీరోయిన్లు) రెమ్యున రేషన్లను నిర్మాతలు పున: పరిశీలిస్తున్నారంది. అయితే ఇండస్ట్రీలో స్టార్ హీరోలకు ఇచ్చే భారీ రెమ్యునరేషన్లపై ఇప్పటికీ అతి తక్కువ స్థాయిలో చర్చ నడుస్తుందని చెప్పింది. కాస్ట్ కటింగ్ ఎఫెక్ట్ ప్రధానంగా హీరోయిన్లు, క్యారెక్టర్ ఆర్టిస్టులపైనే పడుతుందని అభిప్రాయపడ్డింది. అదే సమయంలో కేవలం టాప్ హీరోల రెమ్యునరేషన్లు తగ్గించుకుంటేనే మార్పు మొదలవుతుందని ఓ వర్గానికి చెందిన దర్శకనిర్మాతలు నమ్ముతున్నారని చెప్పుకొచ్చింది. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఇదిలా ఉంటే బ్యాక్ టు బ్యాక్ బాక్సాఫీస్ ఫెయిల్యూర్స్ కారణంగా, థియాట్రికల్ రెవెన్యూ పడిపోవడం కారణంగా నిర్మాతలు ప్రొడక్షన్ ఖర్చులను తగ్గించుకోవాలని చూస్తున్నట్టు ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్.



# వ్యాఖ్యాతగా మారిన శిల్పా శెట్టి..

బాలీవుడ్ నటి శిల్పా శెట్టి కుంద్రా వ్యాఖ్యాతగా 'మా హై నా' అనే సరికొత్త హిందీ కామెడీ కుకింగ్ షో త్వరలో ప్రారంభం కాబోతుంది. ఈ మేరకు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ జీ5 ఆదివారం అధికారిక ప్రకటనను విడుదల చేసింది. మొత్తం పది ఎపిసోడ్ల పాటు సాగే ఈ సిరీస్‌లో ఆరుగురు సినీ సెలబ్రిటీలు తమ తల్లులతో కలిసి పాల్గొనబోతున్నారు. లిల్ ఫ్రోడో ప్రొడక్షన్స్ హౌస్ నిర్మిస్తున్న ఈ షోలో నేటి తరం యువత జీవనశైలికి మరియు తల్లుల సాంప్రదాయ ఆలోచనలకు మధ్య ఉన్న అనుబంధాన్ని వంటగది వేదికగా ఆసక్తికరంగా చూపించనున్నారు.

ఈ కార్యక్రమంలో సునీతా అహుజా-టీనా అహుజా, ఊర్వశి ధోలాకియా-క్షితిజ్ ధోలాకియా, తాన్య మిట్టల్-సునీతా మిట్టల్, గుల్లు-మునేష్ తన్వర్, షాహిదా అన్సారీ-అఫ్ఘాన్, మరియు భాగ్యశ్రీ శర్మ-రింజు శర్మలు జంటలుగా సందడి చేయబోతున్నట్లు తెలుస్తుంది. వంటలు చేస్తూనే ఒకరికొకరు ఎదురయ్యే భావోద్వేగాలు, చిన్నపాటి గొడవలు మరియు జ్ఞాపకాలను ఈ షో కళ్లకు కట్టనుంది. యువతకు మరియు వారి తల్లులకు మధ్య ఉండే ప్రత్యేక బంధాన్ని సరికొత్త కోణంలో చూపించడమే ఈ షో ఉద్దేశమని జీ5 హిందీ బిజినెస్ హెడ్ కావేరి దాస్ తెలిపారు. శిల్పా శెట్టి తనదైన శైలిలో ఈ షోకు మరింత వినోదాన్ని జోడించనున్నారని నిర్మాతలు నీతి మరియు ప్రీతి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వినోదాత్మక కార్యక్రమం త్వరలోనే జీ5లో ప్రసారం కానుంది.

# 'మనీ హైస్ట్' ఫ్రాంచైజీ నుంచి మరో క్రేజీ సిరీస్.. అనౌన్స్‌మెంట్ టీజర్ విడుదల!



ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించిన స్పెయిన్ సిరీస్ 'మనీ హైస్ట్' (లా కాసా డి పాపెల్) అభిమానులకు నెట్‌ఫ్లిక్స్ తీపి కబురు అందించింది. 2021లో ఐదు సీజన్లతో ఈ ఒరిజినల్ సిరీస్ ముగిసినప్పటికీ, ఈ ఫ్రాంచైజీని మరింత విస్తరించనున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ఆదివారం అధికారికంగా ప్రకటించింది. ఈ సందర్భంగా సిరీస్‌కి సంబంధించిన కొత్త టీజర్‌ను విడుదల చేసింది. మనీ హైస్ట్ ప్రపంచం కొనసాగబోతుంది అనే పేరుతో విడుదలైన కొత్త టీజర్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సిరీస్‌కు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించబోతున్నట్లు తెలిపింది.



# చిరంజీవి ఆ దర్శకుడిని ఎందుకు కలిసినట్టు?

2017లో రీఎంట్రీ ఇచ్చిన తర్వాత చిరంజీవి నుంచి ఇప్పటివరకు 7 సినిమాలు చేస్తే అందులో మూడు రీమేక్‌లే. కానీ చిరుపై రీమేక్ హీరో ముద్ర చాలా గట్టిగా పడిపోయింది. ఈ ఏడాది సంక్రాంతికి వచ్చిన 'మన శంకరవరప్రసాద్'కి బదులు ఓ రీమేక్ చేస్తారనే రూమర్స్ వచ్చాయి గానీ దాన్ని పక్కనబెట్టేశారు. ప్రస్తుతానికైతే ఎలాంటి రీమేక్స్ చేయట్లేదు. కానీ మలయాళ దర్శకుడు తరుణ్ మూర్తి.. చిరంజీవి ఇంటికొచ్చి కలవడంతో మళ్లీ రీమేక్ సందేహాలు వచ్చాయి. 'తుడరమ్' సినిమాతో హిట్ కొట్టిన మలయాళ దర్శకుడు తరుణ్ మూర్తి.. హైదరాబాద్ వచ్చి చిరుని కలిశాడు. అయితే ఎక్కడ రీమేక్ రూమర్స్ వస్తాయోనని ముందుగానే క్లారిటీ ఇచ్చేశాడు. 'తుడరమ్' రీమేక్ కోసం తాము కలవలేదని చెప్పాడు. ఆ ఫొటోలని సోషల్ మీడియాలో పంచుకున్నాడు. 'ఈ భేటీకి 'తుడరమ్' రీమేక్‌కి ఎలాంటి సంబంధం లేదు. చిరంజీవి టీమ్ నుంచి స్వయంగా కాల్ వచ్చింది. చిరంజీవి సర్ మిమ్మల్ని వ్యక్తిగతంగా కలవాలనుకుంటున్నారు అని చెప్పడంతో విమానం ఎక్కేసి ఆయన ఇంటికి వచ్చేశా. ఆయనతో సినిమా, నా వ్యక్తిగత జీవితం తదితర విషయాల గురించి చాలాసేపు మాట్లాడుకున్నాం. నేను తీసిన ప్రతి సినిమాని ఎంతో శ్రద్ధగా చూసి, అందులోని ప్రతి సీన్ గురించి వివరించి చెబుతుంటే నాకే ఆశ్చర్యమేసింది. ఎంతటి సూపర్‌స్టార్ అయినా సరే సినిమాలని ఇప్పటికీ చిన్నపిల్లల్లా ఆసక్తితో చూస్తూ అదే ఉత్సాహంతో చర్చించడం చిరంజీవిగారి ప్రత్యేకత' అని తరుణ్ మూర్తి రాసుకొచ్చాడు. ఇది తన జీవితంలోనే అత్యంత మధురమైన, ఉత్సాహభరితమైన సందర్భాల్లో ఒకటని దర్శకుడు తరుణ్ చెప్పుకొచ్చాడు. అయితే చిరంజీవిని ఈ మలయాళ డైరెక్టర్ కలవడం గురించి సోషల్ మీడియాలో అప్పుడే డిస్కషన్స్ మొదలుపెట్టేశారు. త్వరలోనే కొత్త ప్రాజెక్ట్ గురించి అనౌన్స్‌మెంట్ ఉండొచ్చని అనుకుంటున్నారు. ప్రస్తుతం బాబీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న చిరంజీవి.. తర్వాత శ్రీకాంత్ ఓదెలతో కలిసి పనిచేస్తున్నారు. ఆ తర్వాత ఎవరితో చేస్తారనేది ప్రస్తుతానికైతే ఫిక్స్ కాలేదు. బహుశా ఆ ఛాన్స్.. మలయాళ డైరెక్టర్ తరుణ్ మూర్తి అందుకుంటాడేమో చూడాలి?

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967